జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 18 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 116 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న స్టాఫ్ రిపోర్టర్, విలేఖరుల ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

శ్రీ వసాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com



ఇబ్రహీంపట్నం నల్లకుంచె గురుకుల పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

వైజ్ఞానిక ప్రదర్శనలతో ఆలోచింపజేసిన విద్యార్థులు..

స్టాల్లన్నీ సందర్శించి, ఆసక్తిగా పరిశీలించిన మల్‌రెడ్డి రంగారెడ్డి...

సృజనాత్మకతకు వేదికగా పేర్కొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే...

2

మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఇరుకు గల్లీలో 8 అంతస్తుల భవనం సెల్లార్ నిర్మాణం!

అధికారుల ధన వ్యామోహమే అక్రమ నిర్మాణాలకు కారణమా?

మాదాపూర్‌లో యథేచ్ఛగా నిర్మాణాలు..

టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై అనుమానాలు

10





ప్రతీ నిరుపేద ఇంటికి సంక్షేమ పథకం



రాష్ట్రం లో కొత్తగా నెలకు రూ. 114 కోట్ల భారమైనా 4.63 లక్షల కొత్త పింఛన్లు

ఈ నెల 19న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు

కోటీ 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం : చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

3

పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా



. 69 మంది లబ్ధిదారులకు రూ.33.42 లక్షల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

. చెక్కులు అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

8

ఈనెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

18 నుంచి 59 ఏళ్ల వారికి రూ.5 లక్షల జీవిత బీమా

నెల రోజుల్లో అర్హుల వివరాల నమోదు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



7

ఇబ్రహీంపట్నం నల్లకంచె గురుకుల పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్...

వైజ్ఞానిక ప్రదర్శనలతో ఆలోచింపజేసిన విద్యార్థులు..

స్టాల్లన్నీ సందర్శించి, ఆసక్తిగా పరిశీలించిన మల్‌రెడ్డి రంగారెడ్డి...

సృజనాత్మకతకు వేదికగా పేర్కొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే...





ఇబ్రహీంపట్నం నవంబర్ 17 ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం నల్లకంచెలోని తెలంగాణా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం జరిగిన జోనల్ లెవల్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఆకట్టుకుంది. ఇందులో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ జిల్లాల నుంచి 63 పాఠశాలలకు చెందిన 252 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమలోని సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రదర్శించారు. సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమస్యలు, నిత్యజీవితంలో ఎదురయ్యే సవాళ్లకు శాస్త్రీయ పరిష్కారాలు వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

చిన్న వయసులోనే శాస్త్రీయ దృక్పథం...

సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలతో స్వాగతం పలికారు. ప్రతి స్టాల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే... విద్యార్థులతో ముచ్చటించారు. వారు రూపొందించిన ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకుని, వారి ఆలోచనలను అభినందించారు. చిన్న వయసులోనే శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ వినూత్న ఆవిష్కరణలు చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు ఎంతో దోహదపడతాయని మల్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, ప్రతిభతో సైన్స్ ఫెయిర్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లీలావతి, విద్యాధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు...

లేబర్ కోడుల రద్దుకై డిసెంబరులో చలో ఢిల్లీ సిఐటియు.!

చలో పార్లమెంటుకు కార్మికులంతా ఎత్తున తరలి రావాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున పిలుపు



ఇబ్రహీంపట్నం నవంబర్ 17 ప్రజాజ్యోతి: లేబర్ కోడుల రద్దుకై, కనీస వేతనం రూ.42వేల అమలుకై డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో ఢిల్లీ చలో పార్లమెంటుకు కార్మికులంతా ఎత్తున తరలి రావాలని, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున తెలుపునిచ్చారు. సిఐటియు రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ అధ్యక్షతన తుర్కయంజాల్ లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి. జగదీష్ గత కార్యక్రమాల సమీక్షను ప్రవేశపెట్టి, జిల్లాలో కార్మిక సంఘాల కార్యకలాపాలు, భవిష్యత్తు కార్యాచరణ గురించి వివరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక విధానాలపై విమర్శలు చేశారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు...

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించే ఆందోళనలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కోసం ఐక్య పోరాటం...

రంగారెడ్డి జిల్లాలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పారిశ్రామిక కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా ముందుకు వచ్చి ఢిల్లీ ఆందోళనను విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల సాధన, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కోసం ఐక్య పోరాటాలే మార్గమని నాయకులు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేస్తూ ఢిల్లీలో జరిగే ఆందోళనకు అత్యధిక పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోశాధికారి జి కవిత, ఉపాధ్యక్షులు డి కిషన్ ఎన్ రాజు, మల్లేష్, దేవేందర్, పెంటయ్య, స్వప్న, ఎల్లేష్ వీరయ్య, ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, ఈ నరసింహ, పి జగన్, టీ నరసింహ, కృష్ణయ్య, చైతన్య, చందు నాయక్, పోచమోని కృష్ణ, గ్యార పాండు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యం.. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా....

ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీ అరికట్టేలా ప్రజాప్రభుత్వ నిర్ణయాలు...

విద్యాసంస్కరణలకు ఆరుట్ల స్కూల్‌ను మోడల్‌గా తీర్చిదిద్దాం...

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి..

నల్లకంచె గురుకులంలో సైన్స్ ఫెయిర్ ప్రారంభించిన ఎమ్మెల్యే...

తల్లిదండ్రుల కలల సాకారానికి విద్యార్థులు కష్టపడాలని సూచన..

ఇబ్రహీంపట్నం నవంబర్ 17 ప్రజాజ్యోతి: విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నల్లకంచెలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జోనల్ లెవల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మల్‌రెడ్డి...

ఆదర్శంగా ఆరుట్ల పాఠశాల...

ఆరుట్ల పాఠశాలను విద్యారంగంలో ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం వెనుకాడదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.



ప్రైవేటు దోపిడీకి అడ్డుకట్ట..

ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల భారాన్ని తగ్గించి, తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా ఉండేలా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగానే పన్నెండో తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు కాస్మోటిక్స్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు.



తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి...

తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను చదివిస్తున్నారని, వారి కలలను సాకారం చేసే బాధ్యత విద్యార్థులపై ఉందని మల్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వం అవసరమైన వసతులు కల్పించే బాధ్యత తీసుకుంటే, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకునే బాధ్యత విద్యార్థులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ లీలావతి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ అత్యాధునిక పోస్ట్ ప్రొడక్షన్ కేంద్రం ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) : ప్రముఖ ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక పోస్ట్ ప్రొడక్షన్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సంస్థ ఆపరేషన్స్ అండ్ స్ట్రాటజిక్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అఖిల్ అక్కెనేని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 25 ప్రత్యేక సూట్‌లతో పాటు, నగరంలోనే అతిపెద్ద కలర్ గ్రేడింగ్ సూట్, బార్కో హెచ్‌డీఆర్, గ్రేడింగ్, డాల్బీ అట్మాస్ సౌండ్ మిక్సింగ్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. సినిమాలు, ఓటీటీ, టెలివిజన్, ప్రకటనల నిర్మాణాలకు సమగ్ర సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. చిత్ర నిర్మాతలకు నాణ్యమైన సాంకేతిక, సృజనాత్మక సహకారం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

గుండెపోటుతో మృతి చెందిన యువకుడి కుటుంబానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరామర్శ



ఎల్బీనగర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) మన్సూరాబాద్‌లో దీపావళి సందర్భంగా నిర్వహించిన సదర్ వేడుకల్లో గుండెపోటుతో మృతి చెందిన యువకుడు పోచబోయిన భవాని శంకర్ కుటుంబాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరామర్శించారు. చిన్న వయస్సులోనే భవాని శంకర్ మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ యాదవ్, రఘు యాదవ్, అమర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, రవి ముదిరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానిస్తే ఊరుకోం!

రాజ్యాంగంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఈ నెల 26న రాజ్యాంగ మహాసభను విజయవంతం చేయాలి

భారత నాస్తిక సమాజం జిల్లా చైర్మన్ ఆర్.కే. నాగని



చేవెళ్ల నవంబర్ 17(ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అసత్య ప్రచారాలు చేస్తున్న కులవాదులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని భారత నాస్తిక సమాజం జిల్లా చైర్మన్ ఆర్.కే. నాగని అన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ డాక్టర్ కదిరే కృష్ణ రచించిన 'అద్వితీయ నాయకుడు డా. బి.ఆర్. అంబేద్కర్' పుస్తక ఆవిష్కరణ, ఈ నెల 26న నిర్వహించనున్న భారత రాజ్యాంగ మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం చేవెళ్లలోని మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగని మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను విస్మరించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అంబేద్కర్ లేకుంటే దేశంలో ప్రజాస్వామ్య, పార్లమెంటరీ వ్యవస్థ ఏర్పడేదా? అని ప్రశ్నించారు. రాజ్యాంగంపై, అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి సమాజంలో అశాంతిని రెచ్చగొడుతున్న హమారా ప్రసాద్‌పై ఉపా చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కులవాద శక్తులు సమాజంలో విభేదాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. సమ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ వాదులు, దళిత, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ నెల 26న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే భారత రాజ్యాంగ మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన నాయకులు కరుణ్ ఆర్ట్స్, రాధాకృష్ణ, కొండేటి శరత్, శివగాళ్ల శేఖర్, గిరిగళ్ల లోకరాజు, రవి, తాళ్లపల్లి చంద్రయ్య (చందు) తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ నిరుపేద ఇంటికి సంక్షేమ పథకం

రాష్ట్రం లో కొత్తగా నెలకు రూ. 114 కోట్ల భారమైనా 4.63 లక్షల కొత్త పింఛన్లు

ఈ నెల 19న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు

కోటీ 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం : చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి





ఉప్పల్, నవంబర్ 17, (ప్రజాజ్యోతి): రాష్ట్రం లో ప్రతీ నిరుపేద ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం లో మంగళ వారం శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, జోనల్ కమిషనర్ రాధికా గుప్త, డిప్యూటీ కమిషనర్ ఆనంద్ తదితరులతో కలిసి ఉప్పల్ లోని ఎస్ వీ ఎమ్ ఫంక్షన్ హాల్ లో కొత్త చేయూత పింఛన్లు మంజూరు దృవ పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కొత్తగా నెలకు రూ. 114 కోట్ల భారమైనా 4.63 లక్షల కొత్త పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు.

ఈ నెల 19న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు అవుతుందని ఫలితంగా కోటీ 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడించారు.ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న మేడ్చల్ జిల్లాలో కొత్తగా 25,558 మంది కి కొత్తగా పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. ఉప్పల్ నియోజకవర్గం లో కొత్తగా 4,278 కొత్త పింఛన్లు మంజూరు. కాప్రా డివిజన్ లో 1,271 మందికి, నాచారం డివిజన్ లో 1,186 మందికి, ఉప్పల్ డివిజన్ లో 1,821 మంది కి కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఈ నెల 19 నుండి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలులో కి రానుందని దీనితో కోటీ కి పైగా కుటుంబాలలో 18-59 ఏళ్ల వయసు కలిగిన కుటుంబ యజమాని కి బీమా పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తూ యజమానికి మృతి చెందితే బీమా ద్వారా కుటుంబానికి రూ. 5 లక్షల తక్షణ ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను సైతం స్థానికులకే అందించే విధంగా చూస్తామని చెప్పారు. ఉప్పల్లో ఇటీవల కాలంలో చెరువుల అభివృద్ధికి 150 కోట్లు వచ్చాయని మరిన్ని నిధులను అందించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అక్కడ మిగిలిపోయిన దరఖాస్తు చేసుకున్న వారందరికీ పింఛన్లు ముంజరు చేయాలని అన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం

దివ్యాంగు లకు రూ. 6000 పెన్షన్లు ఇవ్వాలని కోరారు.

ఎన్నికల అప్పుడు మాత్రమే రాజకీయాలు మాట్లాడదామని, మిగతా సమయం లో అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

మేడ్చెల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు.

కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం తదితర పథకాలు గతంలో ఎప్పుడు లేవని పేర్కొన్నారు. ప్రతి నిరుపేదకు ఒక పథకం అందుతుందని చెప్పారు.

శంషాబాద్ లో గ్రేటర్ హైదరాబాద్ డీటీఎఫ్ బృందం దాడులు

క్యాబ్ డ్రైవర్ ముసుగులో మిక్సింగ్ లిక్కర్ దందా

ఇద్దరి అరెస్ట్,?10 ఫుల్ బాటిళ్ల కల్తీ మద్యం, 30కి పైగా ఖాళీ ఖరీదైన సీసాలు స్వాధీనం

రాజేంద్రనగర్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) క్యాబ్ డ్రైవర్ ముసుగులో చీప్ లిక్కర్‌ను ఖరీదైన విదేశీ మద్యం సీసాలలో నింపి విక్రయిస్తున్న కల్తీ మద్యం ముఠా గుట్టును ఎక్సైజ్ పోలీసులు రట్టు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ డీటీఎఫ్ సీఐ నరేందర్ ఆధ్వర్యంలోని సిబ్బంది ఈ దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి మిక్సింగ్ చేసిన 10 ఫుల్ బాటిళ్ల మద్యంతో పాటు, 30కి పైగా ఖాళీ ఖరీదైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వంగలి అశోక్ (43) గతంలో 'బగ్గా డిస్టిలరీ' మద్యం తయారీ పరిశ్రమలో పనిచేశాడు. ఆరు నెలల క్రితం అక్కడ పని మానేసి ప్రస్తుతం క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సులువుగా డబ్బు సంపాదించేందుకు గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ డివిజన్ పరిధి సాతంరాయ్ ప్రాంతంలో ఉన్న తన నివాసంలోనే కల్తీ మద్యం దందాకు తెరలేపాడు. ?మహమ్మద్ యాకూబ్ పాషా (29) అనే వ్యక్తి నిర్వహిస్తున్న స్క్రాప్ (పాత సామాన్ల) దుకాణం నుంచి ఖరీదైన బ్రాండ్ల ఖాళీ మద్యం సీసాలను అశోక్ కొనుగోలు చేసేవాడు. వాటిని శుభ్రంగా కడిగి, మూతలను జాగ్రత్తగా తొలగించి, అందులో కేవలం రూ. 560 విలువచేసే 'డాన్ టాస్' వంటి చీప్ లిక్కర్‌ను నింపేవాడు. ఇలా జానీ వాకర్, దివార్స్, 100 పైపర్స్ వంటి ఖరీదైన బ్రాండ్ల సీసాలలో చీప్ లిక్కర్ పోసి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాడు.

?పక్కా సమాచారంతో దాడి:



ఈ అక్రమ దందాపై సమాచారం అందుకున్న కానిస్టేబుల్ ధనుంజయ్, సీఐ నరేందర్‌కు విషయాన్ని చేరవేశారు. దీంతో రంగంలోకి దిగిన డీటీఎఫ్ బృందం సాతంరాయ్ లోని అశోక్ ఇంటిపై ఆకస్మిక దాడి నిర్వహించింది. అక్కడ భారీ మొత్తంలో మిక్సింగ్ చేసిన మద్యం బాటిళ్లు, ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకుంది. అశోక్ ఇచ్చిన సమాచారంతో సీసాలు సరఫరా చేస్తున్న స్క్రాప్ దుకాణం యజమాని మహమ్మద్ యాకూబ్ పాషాను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

?కొనుగోలుదారులపైనా నిఘా:

నిందితులు ఈ కల్తీ మద్యాన్ని స్థానికంగా ఉన్న సుమారు 10 మందికి విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని విచారించనున్నట్లు తెలిపారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న మద్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. ?ఈ ఆపరేషన్‌లో సీఐ నరేందర్‌తో పాటు ఎస్సైలు హనుమంతు, నజీర్ పాషా, ఇన్‌ఛార్జ్ సీఐ భరత్ కుమార్, సిబ్బంది ధనుంజయ్, అభినయ్, కిషన్, భాస్కర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలి

రాజేంద్రనగర్,హైదర్ గూడ డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ సుభాష్ రెడ్డి

హైదర్ గూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం

రాజేంద్రనగర్,నవంబర్ 17 (ప్రజా జ్యోతి) రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో కార్యకర్తలంతా సమిష్టిగా కష్టపడి పనిచేయాలని రాజేంద్రనగర్,హైదర్ గూడ డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు. కోలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి,ఇన్చార్జి కార్తీక్ రెడ్డిల ఆదేశానుసారం మంగళవారం హైదర్ గూడ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో పార్టీ బలోపేతం,ఎన్నికల వ్యూహంపై విస్తృతంగా చర్చించారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై అనుసరించాల్సిన

ముఖ్యనియమాలు,

పార్టీ క్రమశిక్షణపై కోలన్ సుభాష్ రెడ్డి పలు సూచనలు చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, కింది స్థాయి నేతలతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల నమోదుతో పాటు ప్రచారంపైనా దృష్టి పెట్టాలని తెలిపారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎస్.వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి, మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరేందర్ రావు,రమేష్ ముదిరాజ్, సదాల వెంకట్ రెడ్డి, జాలిగం చిత్తారి,జీవన్ దాస్, ఎడ్లకాడిసూర్యం, కోరనిమహేత్మా, నవీన్,డేవిడ్ శ్రీనివాస్,మజ్జిగనరేష్ యాదవ్,ఆనంద్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్‌లో సెయింట్ జాన్స్ ప్రాంతీయ సెమినార్ అతిథులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యన్ . రాంచందర్ రావు,

రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్





ఉప్పల్,నవంబర్ 17, (ప్రజాజ్యోతి) రామంతాపూర్‌లో మంగళవారం నిర్వహించిన సెయింట్ జాన్స్ ప్రాంతీయ సెమినార్ సదస్సుకు ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు యన్.రాంచందర్ రావు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాల్లో పనిచేస్తున్న వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల (ఎన్జీవోస్) అధ్యక్షులు, ప్రతినిధులు తమ సంస్థలు నిర్వహిస్తున్న విద్యా, సామాజిక, వైద్య సేవా కార్యక్రమాల గురించి వివరించారు.ముఖ్యంగా విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్ సి ఆర్ ఏ) సవరణ--2026 దాని అమలుకు సంబంధించిన అంశాలు, స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవా కార్యక్రమాల నిర్వహణ లో ఎదురయ్యే సవాళ్లను వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యల పరిష్కారానికి తగిన మార్గదర్శకత్వం, సహకారం అందించాలని ప్రతినిధులు కోరారు. దేశ నిర్మాణంలో, ప్రజల సంక్షేమం లో స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఓబీసీ ప్రధానకార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ , మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కౌన్సిల్ మెంబర్ తాళ్ల బాలకృష్ణ గౌడ్ , మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,బీజేపీ నాయకులు శాగా రవి, దర్శనల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, శైలేందర్, ప్రణీత్ సెయింట్ జాన్స్ సంస్థ ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు, పలువురు ప్రముఖులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రత్యేక లోక్ అదాలత్‌కు సన్నాహాలు

ఎన్ఐ యాక్ట్ కేసుల పరిష్కారమే లక్ష్యం

21న ప్రత్యేక లోక్ అదాలత్





కూకట్‌పల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): ఎన్ఐ యాక్ట్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 21న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు కూకట్‌పల్లి బార్ అసోసియేషన్‌లో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కూకట్‌పల్లి మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, ××× అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఎన్ఐ యాక్ట్‌కు సంబంధించిన కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య సమన్వయం, పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించే అంశాలపై సలహాలు సూచనలు అందించారు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించడంతో పాటు, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎ× అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరితతో పాటు మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కూకట్‌పల్లి కోర్టు సముదాయ పరిధిలోని న్యాయమూర్తులందరూ హాజరయ్యారు.

ఎమ్మెల్యే సహకారంతో బుగ్గ జాతరకు 45 లక్షల నిధులు మంజూరు

చురుగ్గా కొనసాగుతున్న జాతర ఏర్పాట్ల పనులు

బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అనంగల్ల యాదయ్య

సిసి రోడ్డు అతిథిగృహ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం నవంబర్ 17 ప్రజాజ్యోతి: ఈనెల 24 నుండి ప్రారంభం అయ్యే శ్రీఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర బుగ్గ జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు, ఆరుట్ల మాజీ సర్పంచ్, బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అనంగల్ల యాదయ్య అన్నారు. మంగళవారం రోజున ఆరుట్ల గ్రామంలో బుగ్గజాతర సందర్భంగా రూ.20లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను, ఆలయం వద్ద రూ. 25లక్షలతో నిర్మిస్తున్న అతిథి గృహ నిర్మాణ పనులను దేవాలయ కమిటీ మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆరుట్ల వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్, దేవాలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి, మానిపాటి వెంకటేష్, ఎన్నిదుల సురేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు, కోరే బాబు, ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం, నాయకులు మార సురేష్, మాదగోని జంగయ్య గౌడ్, భాస్కర్ రైనా, ఎండి అశ్రఫ్, ఆడెపు మధు, లొంగారి భాస్కర్, కాసుల ఆంజనేయులు, దూసరి రాజు, పంబాల టిల్లు, ప్రజాగలం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

?నాచారం సెయింట్ పీటర్స్ పాఠశాల ఆవరణలో అయ్యప్ప స్వాములు హిందూబంధువుల నిరసన.

యాజమాన్యం దిగిరావడం తో సద్దుమణిగిన వివాదం

బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్

ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర గురు స్వామి

ఉప్పల్, నవంబర్ 17, (ప్రజాజ్యోతి): ?నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో అయ్యప్ప మాలధారణ లో ఉన్న విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుకు నిరసనగా పాఠశాల ఆవరణలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న అయ్యప్ప స్వాములు, హిందూ బంధువులు స్థానిక బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు తరలివచ్చి యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.?విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం తగదని ఆందోళన కారులు డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నాచారం స్థానిక ఎస్.హెచ్.ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) రఘునాథ్ అక్కడికి చేరుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపారు.?ఎస్.హెచ్.ఓ రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల అనంతరం పాఠశాల



యాజమాన్యం దిగివచ్చింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని యాజమాన్యం స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వడంతో అయ్యప్ప స్వాములు,బీజేపీ నాయకులు తమ నిరసనను విరమించారు.దీంతో పాఠశాల వద్ద పరిస్థితి సద్దుమణిగింది.

?ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతాగొని గోపాల్ గౌడ్, ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర గురుస్వామి,అయ్యప్ప స్వాములు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమం,

అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి







బషీరాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండల కేంద్రంలో మండలానికి చెందిన దాదాపు 1,031 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ తో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ మాట్లాడుతూపెన్షన్ పథకంలో అవినీతికి తావులేదు.. ఎవరైనా (రాజకీయ నాయకులైన, అధికారులైన) పెన్షన్ ఇప్పిస్తామని డబ్బులు అడిగితే సహించేది లేదు.అర్హతే ప్రామాణికంగా, ఎలాంటి అవినీతి, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశాం.పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం తెరదించింది. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీ వద్దకే వచ్చి పెన్షన్ మంజూరు పత్రాలను అందించడం ఎంతో సంతోషంగా ఉంది.గత పదేళ్ల పాలనలో కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన ప్రజలకు ఇప్పుడు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం. రాష్ట్రంలోని పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలనే సంకల్పంతో రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నాం.బషీరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించాం. మండలంలోని రహదారులన్నింటినీ అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నాం గతంలో జూనియర్ కళాశాలకు జీవోలు ఇచ్చి వదిలేశారు. కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి తరగతులను ప్రారంభించాం. నేడు విద్యార్థులు కళాశాలలో చదువుతున్నారు.ఈ నెల 19న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించబోతున్నాం. పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం.పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం. గ్రామాల్లో పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నాం.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. నూతన ఇళ్లలో దీపావళి పండుగ చేసుకున్నాం.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఆదుకునే వారు లేని అభాగ్యులు ప్రభుత్వ సహాయం కోసం ఇబ్బందులు పడకూడదన్నదే మా సంకల్పం.తాండూరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనిత సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మహారాజ్, సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకరప్ప ఎంపీడీవో సంపత్ కుమార్ తహసిల్దార్ సహిదా బేగం మండల విద్యాధికారి దూసరాములు మండల వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్--143 వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా వి. శ్రీనివాసరావు నియామకం..

రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా కొత్త శ్రీనివాస్ ఎన్నిక





పరిగి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): తాండూరులో మంగళవారం నిర్వహించిన టీయూడబ్ల్యూజే హెచ్--143 నియోజకవర్గ ఎన్నికల సమావేశంలో వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే హెచ్--143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఆసిఫ్, జిల్లా అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజన్ ఆంధ్ర వికారాబాద్ జిల్లా బ్యూరో వి. శ్రీనివాసరావును టీయూడబ్ల్యూజే హెచ్--143 రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా అధికారికంగా ప్రకటించారు.

అదేవిధంగా తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల యూనియన్ (టెంజు) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పరిగి ఎన్టీవీ రిపోర్టర్ కొత్త శ్రీనివాస్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా ఐ-న్యూస్ పరిగి రిపోర్టర్ పర్వమోని బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రాజ్ న్యూస్ రిపోర్టర్ జ్యోతిర్లింగం గౌడ్ ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే హెచ్--143 జిల్లా ఉపాధ్యక్షుడిగా మహా న్యూస్ రిపోర్టర్ పండాల సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సీవీఆర్ రిపోర్టర్ కంటికి రఘు, సహ కార్యదర్శిగా పూడూరు నవతెలంగాణ రిపోర్టర్ రమేష్‌ను ఎంపిక చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా పరిగి 1టీవీ రిపోర్టర్ టి. దుర్గాప్రసాద్, పరిగి ఉదయం రిపోర్టర్ శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు, ఐక్యతను బలోపేతం చేయడానికి కృషి చేయాలని సమావేశంలో ఆకాంక్షించారు.

కూకట్‌పల్లిలో 4,092 మందికి కొత్త పెన్షన్లు

అర్హులైన పేదలకు అండగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం: శేరి సతీష్ రెడ్డి





కూకట్‌పల్లి నవంబర్ 17(ప్రజా జ్యోతి):- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో కొత్తగా 4,092 మంది లబ్ధిదారులు పెన్షన్లకు ఎంపికైనట్లు వెల్లడించారు. సర్కిళ్ల వారీగా కూకట్‌పల్లిలో 705 మంది, మూసాపేటలో 2,179 మంది, ఓల్డ్ బోయిన్‌పల్లిలో 1,208 మంది చొప్పున మొత్తం 4,092 మంది అర్హులకు పెన్షన్లు మంజూరైనట్లు వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన నిరుపేదలకు పెన్షన్ల ద్వారా ఆర్థిక చేయూత అందించి వారి జీవనానికి భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆంజనేయ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కొత్త పెన్షన్లకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, పీసీసీ నాయకులు, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొంటారని తెలిపారు.అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డుల మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ చేరవేయడంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు."పేదల సంక్షేమం.. అర్హులకు ఆర్థిక భరోసా ఇదే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం" అని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

ఈనెల 19న ప్రారంభం

మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి



కొత్తూరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా కొత్తూరు మునిసిపాలిటీ పరిధిలో నవంబర్ 19వ తేది గురువారం రోజున ఉదయం 2వ,3వ వార్డులు తిమ్మాపూర్ బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద,1వ, 12వ వార్డులు స్టేషన్ తిమ్మాపూర్ వద్ద,హనుమాన్ టెంపుల్ వద్ద,4వ,5వ,6వ,7వ వార్డులు కొత్తూరు మందోని మైసమ్మ టెంపుల్ వద్ద,8వ, 10వ వార్డులు పాత మున్సిపల్ కార్యాలయం వద్ద, 9వ,11వ వార్డులు ఎంఈఓ కార్యాలయం వద్ద ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తులు తీసుకోబడును అని మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు.కావున దరఖాస్తుదారులు బీమాదారుని కుటుంబం ఆధార్ కార్డులు మరియు రేషన్ కార్డు ఉంటే రేషన్ కార్డు తీసుకోని వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డి తెలియజేశారు.

ఉద్యోగాలే లక్ష్యంగా.. ప్రత్యేక శిక్షణ!

పోటీ పరీక్షల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకట్ రెడ్డి

చేవెళ్ల డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షల శిక్షణ ప్రారంభం





చేవెళ్ల, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే గ్రామీణ విద్యార్థుల ఆశయాలకు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేయూతనందిస్తోంది. పోటీ పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించేలా సమగ్ర శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సి. కాంచనలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ మనీషా అనంత్ రెడ్డి, సత్యసాయి సేవా సంస్థల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాలాచారి, మాజీ డీఎస్పీ మధనం గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాల చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. పోలీసు కానిస్టేబుల్, ఎస్సై, బ్యాంకింగ్, రైల్వే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయనున్నారు. కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా తరగతి బోధనతోపాటు శారీరక దారుఢ్య శిక్షణ అందించనుండటం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఈ కోచింగ్ మార్చ్ 19 2026 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రమేష్ బాబు, శిక్షణా కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

పరిగి పట్టణం, మండలంలో 783 మందికి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ





పరిగి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణంలోని కేఆర్ ఫంక్షన్ హాల్‌లో పరిగి పట్టణం, మండల పరిధిలోని 783 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పరిగి పట్టణానికి చెందిన 297 మంది, పరిగి మండలానికి చెందిన 486 మంది లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత, గీత కార్మికులు తదితర వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు ఊరట కల్పిస్తూ నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నూతన పింఛన్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారుల ఖాతాల్లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19వ తేదీ సాయంత్రంలోపు పింఛన్ నగదు నేరుగా జమ అవుతుందని వెల్లడించారు. రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు





యాలాల్ నవంబర్ 17 ప్రజా జ్యోతి యాలాల్ మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో యాలాల్ మండలానికి చెందిన దాదాపు 793 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (దీవీ=)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

పెన్షన్ పథకంలో అవినీతికి తావులేదు.. ఎవరైనా (రాజకీయ నాయకులైన, అధికారులైన) పెన్షన్ ఇప్పిస్తామని డబ్బులు అడిగితే సహించేది లేదు.

పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం తెరదించింది. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీ వద్దకే వచ్చి పెన్షన్ మంజూరు పత్రాలను అందించడం ఎంతో సంతోషంగా ఉంది.

గత పాలకులు మాటలకే పరిమితమయ్యారు. మేము ఇచ్చిన హామీలను ఆచరణలో చూపిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లను అందించాం. రైతులకు రుణమాఫీ చేశాం. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాం. త్వరలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా చేపడతాం. తాండూరు నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. ముఖ్యంగా యాలాల మండలంలోని అన్ని రోడ్ల పనులు కొనసాగుతున్నాయి. ఏడాది లోపు ఈ పనులను పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం.

జుంటుపల్లి ప్రాజెక్టు అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించాం. ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే మా లక్ష్యం.

రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా శివసాగర్ ప్రాజెక్టు పనులను కూడా ప్రారంభిస్తాం.

విద్యారంగంలో సమూల మార్పుల దిశగా దౌలాపూర్‌లో సుమారు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నాం. ఏడాది లోపు ఈ పాఠశాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. లక్ష్మీనారాయణపూర్--దేవనూర్, లక్ష్మీనారాయణపూర్--మైల్వార్ రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కోకట్ బ్రిడ్జి నిర్మాణం కూడా చేపడతాం. గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రతి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు భవనాలు (భవన+), పాఠశాలలకు ప్రహరీ గోడలు, గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేశాం. ఆయా పనులు దశలవారీగా కొనసాగుతున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తూ, వారి ఆరోగ్యం, చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరాలి, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా భరోసా కలగాలి. తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ ఐ సి ఎస్ చైర్మన్ అనిల్ కుమార్ వివిధ గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు ఉప సర్పంచ్లు డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే....

పేదప్రజల అభివృద్ధి కోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు సిద్ధం...

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక...

ప్రతి గడపకూ పథకాలు చేర్చే బాధ్యత అధికారులదేనన్న మల్‌రెడ్డి...







ఇబ్రహీంపట్నం నవంబర్ 17 ప్రజాజ్యోతి: పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతుంటే ఓర్వలేక కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు తీరు మార్చుకోకపోతే.... ఇబ్రహీంపట్నం నడిరోడ్డుపై నిలబెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం నియోజక వర్గానికి సంబంధించిన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమం ఇబ్రహీంపట్నంలోని శాస్తా గార్డెన్స్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రంగారెడ్డి, అడిషనల్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను అందజేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు...

మహిళా సాధికారత, పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ పథకాన్ని పేదల గడపకు చేర్చే బాధ్యత అధికారులేదనని చెప్పారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందని పక్షంలో నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్లు వచ్చాయని... రెండు విడతల్లోనూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లు చెప్పారు. మిగిలిన వారికి సైతం విడతల వారీగా ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

వక్రభాష్యాలతో చిల్లర రాజకీయాలు....

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మల్‌రెడ్డి మండిపడ్డారు. వక్రభాష్యాలతో చిల్లర రాజకీయాలు ఇదే తీరుగా కొనసాగిస్తే... ఇబ్రహీంపట్నం నడిరోడ్డుపై నిలబెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. పదేళ్లలో నియోజకవర్గాన్ని దోపిడి చేశారని, తిన్నదంతా కక్కించే రోజులు ముందున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్డిఓ, ఆర్డీవో, ఎమ్మార్వోలు, మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావణమోని లింగం, మున్సిపల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలో నేడే నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ

ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

పెన్షన్ మంజూరైన ప్రతి లబ్ధిదారులు హాజరు కావాలన్న అధికారులు

రాజేంద్రనగర్,నవంబర్ 17 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం 10:30 గంటలకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేసి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేయనున్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలం, శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ,శంషాబాద్ డివిషన్‌లు, నార్సింగి సర్కిల్, రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలో నూతనంగా పెన్షన్ మంజూరైన లబ్ధిదారులందరూ నిర్ణీత సమయానికి ఆడిటోరియంకు హాజరై తమ మంజూరు పత్రాలను స్వీకరించాలని అధికారులు కోరారు.

మాటలకే పరిమితమైన హామీలు

ఆరు గ్యారంటీలు.. 420 హామీల అమలేది?

మూడేళ్లయినా నెరవేరని హామీలు

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేత చాకలి రవికుమార్



చేవెళ్ల, నవంబరు 17(ప్రజా జ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు నెరవేరుస్తుందని బీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి చాకలి రవికుమార్ ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీల అమలు ఏమయ్యాయని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయా? అని ప్రశ్నించారు. అధికారంలోకి రావడానికి ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటి అమలులో మాత్రం జాప్యం చేస్తోందని విమర్శించారు. ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రకటనలకే పరిమితం కాకుండా హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను అధికారంలోకి వచ్చాక విస్మరించడం సరికాదన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న హామీల అమలుకు కార్యాచరణ ప్రకటించి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

శేరిలింగంపల్లి లో నూతన చేయూత పెన్షన్ మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ - 49, శేరిలింగంపల్లి జోన్ పరిధిలో నూతన చేయూత పెన్షన్ మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ,జోనల్ కమీషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి ఐఏఎస్,తెలంగాణ యాదవ కురుమ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎం.రఘునాథ్ యాదవ్,డిప్యూటీ కమీషనర్ ఇస్లావత్ నాయక్, కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేయూత పెన్షన్ లబ్దిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు,దివ్యాంగులు తదితర అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు.అర్హులైన ఏ ఒక్క లబ్దిదారుడు కూడా పెన్షన్ కు దూరం కాకూడదనే ఉద్దేశంతో డివిజన్ లోని ప్రతి బస్తీ,కాలనీలో సర్వే చేయించి అర్హులైన వారందరికీ పెన్షన్ అందేలా కృషి చేస్తామని ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, అధికారులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు

తెలిపిన బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): ప్రజా నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రతినిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్న నవీన్ యాదవ్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని మునుముందు ఉన్నత పదవులు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నాము కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు తెలుగు ఐలేష్ యాదవ్ బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందేలా కుమార్ యాదవ్ యాదవ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నవీన్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించాం

గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్





మోమిన్ పేట్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) దుర్గం చెరువు: వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో పింఛన్ అర్హత పొందిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయించేందుకు కృషి చేశామని గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ తెలిపారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా స్వయంగా చొరవ తీసుకొని కృషి చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వేమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్‌తో పాటు వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో అర్హులైన వారికి పింఛన్లు అందించేందుకు కృషి చేసినందుకు సర్పంచ్ లావణ్య మోహన్‌ను అభినందించారు. గ్రామ ప్రజలకు మేలు జరిగేలా మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం పెంచాలి

ధారూర్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ





ధారూర్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం ధారూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రిసెప్షన్, వివిధ రిజిస్టర్ల నిర్వహణ, పెండింగ్ కేసుల పరిష్కారంపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, రాత్రి గస్తీని ముమ్మరం చేయడం, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించడంపై పలు సూచనలు చేశారు. పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘురాం, ఎస్ఐ సురేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం

బీఆర్ఎస్ సర్పంచులకు కుర్చీలు కరువు.. కార్యక్రమంలో అసంతృప్తి



బషీరాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హాజరయ్యారు.అయితే కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు సర్పంచులకు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయకపోవడంతో వారు కార్యక్రమం పూర్తయ్యే వరకు నిలబడాల్సి వచ్చింది. దీంతో సదరు సర్పంచుల్లో అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పార్టీ భేదాలు లేకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధులందరికీ సముచిత గౌరవం కల్పించాల్సి ఉండగా, కుర్చీల ఏర్పాటు విషయంలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై చర్చ జరుగుతోంది. రిపోర్టర్లకు కూడా కుర్చీలు లేక నిలబడి ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ ఘటనపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు.నేడు కొత్త పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ముఖ్య అతిథిగా హాజరుకానున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై పథకాల ప్రయోజనాలు పొందాలి

గోగ్యనాయక్ తండ సర్పంచ్ భాస్కర్ నాయక్



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 17: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారా మంజూరైన నూతన చేయూత పెన్షన్లతో పాటు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నేడు చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లను,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నారు.ఈ సందర్భంగా గోగ్యనాయక్ తండ సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ..ప్రభుత్వం అర్హులైన పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు.కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులతో పాటు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పొందనున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ప్రజాప్రతినిధులు,నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు.

నూతన పింఛన్ పత్రాలను పంపిణీ చేసిన మైల్వార్ సర్పంచ్ సీమ సుల్తాన్

ఎన్నో రోజుల నిరీక్షణకు తెర.. పింఛన్లు అందడంతో లబ్ధిదారుల్లో ఆనందం



బషీరాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామానికి చెందిన నూతన పింఛన్ పత్రాలను గ్రామ సర్పంచ్ సీమ సుల్తాన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎన్నో రోజులుగా నూతన పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు కావడంతో వారిలో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా సర్పంచ్ సీమ సుల్తాన్ మాట్లాడుతూ.. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నూతన పింఛన్లను ఈరోజు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నూతన పింఛన్లు పంపిణీ చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ శంకరప్ప ఉప సర్పంచ్ తమన్న సొసైటీ డైరెక్టర్ చంద్రశేఖర్ వార్డు మెంబర్స్ శామప్ప కార్యదర్శి అశోక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విష్ణువర్ధన్ టాపేరి రాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అందుతున్నాయి

ఎన్నో రోజుల నిరీక్షణకు తెర.. పింఛన్లు అందడంతో లబ్ధిదారుల్లో ఆనందం

కాశీపూర్ సర్పంచ్ హరిత రాఘవేందర్



బషీరాబాద్ నవంబర్ 17 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో మంగళవారం కాశీపూర్ గ్రామానికి చెందిన నూతన పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీంపూర్ గ్రామ సర్పంచ్ హరిత రాఘవేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఎన్నో రోజులుగా నూతన పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఈరోజు పింఛన్ పత్రాలు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు.నూతన పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

బషీరాబాద్ ఎంపీడీవోకు షోకాజ్ నోటీసులు


పింఛన్ల పంపిణీలో నిబంధనల ఉల్లంఘనపై కలెక్టర్ చర్యలు

బషీరాబాద్ నవంబర్ 17 ప్రజాజ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప టెంపుల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ బషీరాబాద్ ఎంపీడీవోకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న 24 గంటల్లోగా సమగ్ర సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా వివరణ ఇవ్వని పక్షంలో తదుపరి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించినట్లు సమాచారం.



ఫ్లెక్సీలో ఫోటో లేకపోవడంతో కార్యకర్తల ఆగ్రహం

అధికారులను నిలదీసిన కార్యకర్తలు.. ఎమ్మెల్యే జోక్యంతో సద్దుమణిగిన వివాదం





బషీరాబాద్ నవంబర్ 17 ప్రజాజ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఫ్లెక్సీ వివాదం కలకలం రేపింది. కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలో బషీరాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మహారాజ్ ఫొటో లేకపోవడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులను నిలదీస్తూ ఆందోళనకు దిగారు.
దీంతో కార్యక్రమ ప్రాంగణంలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. పరిస్థితిని గమనించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జోక్యం చేసుకుని కార్యకర్తలకు నచ్చజెప్పారు. వివాదానికి కారణాలను వివరించి, వారికి సర్దిచెప్పడంతో చివరకు వివాదం సద్దుమణిగింది.

పశువుల తొట్టె నిర్మాణం పనులకు భూమి పూజ

వచ్చే వేసవి నాటికి నీటి తొట్టెల నిర్మాణం పూర్తి చేస్తాం

గౌతాపూర్ సర్పంచ్ సుజనా





తాండూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ శివారులో పశువుల దాహార్తిని తీర్చడం కోసం నీటి తొట్టెల నిర్మాణం పనులకు భూమి పూజ చేసినట్లు గ్రామ సర్పంచ్ జెన్నె సుజనా వివరించారు. మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి జెన్నే నాగప్ప, మల్ రెడ్డి,రాజు రెడ్డి, జెన్నె మహేష్ కుమార్, వార్డు సభ్యులు పాల రాములు, పత్తి రాములు,సమక్షంలో నీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆమె చెప్పారు. ముఖ్యంగా పెద్ద పశువులతో పాటు మేకలు, గొర్రెలకు అనుకూలమైన విధంగా నీటి తొట్టే ల నిర్మాణం పనులు చేపడతామని గుర్తు చేశారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్న కారణంగా పశువుల దాహార్తిని తీర్చడం మన బాధ్యతగా భావిస్తూ తొట్టెల నిర్మాణం పనులు చేపట్టినట్లు వివరించారు. గ్రామ శివారులో నీటి నిల్వ తొట్టెలు నిర్మించడంతో పశువుల దాహార్తిని తీర్చుకోవడంలో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుంటదని చెప్పారు. అదేవిధంగా గ్రామ ప్రజలు కూడా ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ టెక్నీషియన్ మల్లికార్జున, పలువురు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా సాగుతున్న జాతీయ రహదారి పనులు

గౌతాపూర్ వద్ద విస్తరణ పనులకు భూమిపు చేసిన సర్పంచ్



తాండూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ శివారు నుండి కొడంగల్ రోడ్డు వరకు చేపట్టిన జాతీయ రహదారి పనులకు గౌతాపూర్ సర్పంచు జెన్నె సుజనా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌతాపూర్ గ్రామ శివారు నుండి కొడంగల్ రోడ్డు మార్గంలోని బైపాస్ రోడ్డు వరకు చేపట్టనున్న రోడ్డు విస్తీర్ణం పనులతొ రాకపోకలకు అంతరాయం లేకుండా ఉందని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జెన్నె నాగప్ప, మల్ రెడ్డి, రాజు రెడ్డి, జెన్నె మహేష్ కుమార్, పలువురు వార్డు సభ్యులు, ఆర్ అండ్ బి అధికారులు, తదితరులు ఉన్నారు.

చౌడాపూర్‌లో నేడు చేయూత పెన్షన్లు,కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ముఖ్య అతిథిగా హాజరుకానున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 17 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన నూతన చేయూత పెన్షన్లతో పాటు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నేడు చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,తన చేతుల మీదుగా నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లను, కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ,అర్హులైన లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరై పెన్షన్లు,చెక్కులు స్వీకరించాలని కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజాప్రతి నిధులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈనెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

18 నుంచి 59 ఏళ్ల వారికి రూ.5 లక్షల జీవిత బీమా

నెల రోజుల్లో అర్హుల వివరాల నమోదు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 17(ప్రజా జ్యోతి): జిల్లాలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన కుటుంబ యజమానులకు రూ.5 లక్షల జీవిత బీమా సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి పథకం ప్రారంభించి, నెల రోజుల్లోగా అర్హుల వివరాల నమోదు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పథకం అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు జీవిత బీమా ప్రయోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. త్వరలో మొబైల్ యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు పథకంపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో సర్పంచులు, మున్సిపాలిటీల్లో వార్డు సభ్యులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ, రేషన్ కార్డు ఆధారంగా కుటుంబాల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని, కుటుంబ యజమాని భార్యను నామినీగా పేర్కొనాలని సూచించారు. ఆధార్‌లో పుట్టిన తేదీ లేకుంటే జూలై 1వ తేదీని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ఆధార్, ఫోన్ నంబర్, నామినీ వివరాలను పరిశీలించి దరఖాస్తు ఫారాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ నెల 19 నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో నేరుగా వివరాల నమోదు, గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలకు కూడా పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరో అదనపు కలెక్టర్ వెంకటాచారి మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పథకాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, డీఆర్‌డీఏ శ్రీనివాస్, డీపీఓ జయసుధ, సీపీఓ వెంకటేశ్వర్లు, ఎల్‌డీఎం మహమూద్, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టీయుడబ్ల్యూజే హెచ్ 143 నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక

నియోజకవర్గ అధ్యక్షులుగా మొగులయ్య ఏకగ్రీవం



యాలాల నవంబర్ 17 ప్రజా జ్యోతి – టి యు డబ్ల్యూ జే హెచ్ 143 తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులుగా మొగులయ్య (వు దయం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం తాండూరు పట్టణంలోని హిమాలయ ఫంక్షన్ హాల్లో టియుడబ్ల్యూజే హెచ్ 143 తాండూరు నియోజకవర్గ కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద చారి ఉపాధ్యక్షులు జావిద్ హుస్సేన్ జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.ఈ ఎన్నికలను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆసిఫ్ హుస్సేన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యులను వికగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గం అధ్యక్షులుగా మొగులయ్య(వుదయం) రిపోర్టర్ యాలాల, ఉపాధ్యక్షులుగా మునీర్ (మున్సిఫ్) ప్రధాన కార్యదర్శిగా అనంతయ్య, సహా కార్యదర్శిగా నాగేందర్, మాధవ్, కోశాధికారిగా పర్యాద కిరణ్ కుమార్, తాండూరు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా రూప్ సింగ్ (సివిఆర్ న్యూస్) ప్రధాన కార్యదర్శిగా వీరేంద్ర ప్రసాద్ (అ9న్యూస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం

టీయూడబ్లుజే హెచ్ -143 తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడుగా మొగులయ్య





తాండూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి :- జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతామని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం రోజు టీయూడబ్లుజే, హెచ్ 143 తాండూర్ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నికలు తాండూర్ పట్టణంలోని హిమాలయ హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా నూతన అధ్యక్షుడిగా యాలాల మండలం వుదయం దినపత్రిక రిపోర్టర్ మొగులయ్య ను తాండూరు నియోజకవర్గం నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.అదేవిదంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రూప్‌సింగ్. ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు రవికుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొగులయ్య, ఉపాధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా అనంతయ్య, సహాయ కార్యదర్శిగా నాగేందర్, కోశాధికారిగా పర్యాద కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు.
అదేవిధంగా తాండూరు డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రూప్‌సింగ్ (సీవీఆర్ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా వీరేంద్ర ప్రసాద్ (ఎన్ 9 న్యూస్), డివిజన్ కోశాధికారిగా మ్యాతారి గణేష్ (మీ 31 న్యూస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

అయ్యప్ప స్వాముల ఆశ్రమం నిర్మాణానికి భూమి పూజ

రూ 51 వేల విరాళం అందజేసిన చైర్పర్సన్



తాండూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి:-తాండూరు పట్టణం సాయిపూర్ 11వ వార్డులో శ్రీ అయ్యప్ప స్వాములు బస చేసేందుకు ఏర్పాటు చేసిన మురుగన్ ఆశ్రమానికి నూతన భవన నిర్మాణానికి మంగళవారం రోజు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి భవన నిర్మాణానికి గాను తన వంతు సహాయంగా రూ.51 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న మురుగన్ ఆశ్రమ నిర్మాణానికి అందరు సహకరించాలని సూచించారు.ఇక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆలయాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మురుగన్ ఆశ్రమ నిర్వాహక అయ్యప్ప స్వాములు జైపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రైవేటు ఆస్పత్రులు సేవల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నిర్లక్ష్యం వహిస్తే జరిమానాల తోపాటు అనుమతుల రద్దు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్ లాల్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 17(ప్రజా జ్యోతి): జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం వారానికి ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, జిల్లాకు నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి ప్రోగ్రాం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను సంబంధిత ఆన్‌లైన్ పోర్టళ్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. సుధాకర్ లాల్ తెలిపారు. ప్రతి నెల 5వ తేదీలోపు హెచ్ఎం ఐఎస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని, ప్రతిరోజూ సేవల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. జిల్లాలో 47 ఆస్పత్రులు హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో, 85 ఆస్పత్రులు ఐ హెచ్ ఐ పి పోర్టల్‌లో, 41 ల్యాబ్‌లు ఐ హెచ్ ఐ పి లో నమోదై ఉన్నాయని తెలిపారు. వీటికి ఇప్పటికే ఆన్‌లైన్ నమోదు విధానంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అవగాహన కల్పించినప్పటికీ కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లు సేవల వివరాలను నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. దీనివల్ల జిల్లా ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాల సాధనకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఇకపై కూడా నిర్లక్ష్యం కొనసాగిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ అమృతలక్ష్మి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ పద్మ, డాక్టర్ విద్యాప్రియ, డెమో శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

400 ఏళ్ల చరిత్రకు ముప్పు.. అల్వాల్ చిలకమఠం రామాలయ భూముల పరిరక్షణకు పట్టణవాసుల డిమాండ్!





అల్వాల్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) అల్వాల్‌లోని చారిత్రక చిలకమఠం రామాలయ ప్రాంగణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 400 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయ వారసత్వం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో అక్రమ నిర్మాణాలకు జీహెచ్ఎంసీ అధికారులు అనుమతులు ఇవ్వడం శోచనీయమని వారు పేర్కొన్నారు.1961లో ప్రచురితమైన 'ఫెయిర్స్ అండ్ ఫెస్టివల్స్' పుస్తకంలోని వివరాలతో పాటు జనాభా లెక్కలకు సంబంధించిన రికార్డుల్లోని 58, 59 పేజీలలో చిలకమఠం రామాలయ చరిత్రకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని పట్టణవాసులు వెల్లడించారు. అప్పటికే సుమారు 350 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయంగా ఈ దేవాలయం ప్రస్తావించబడిందని తెలిపారు. ఆలయానికి 13 ఎకరాల భూమి ఉన్నట్లు చారిత్రక రికార్డుల్లో పేర్కొనబడిందని గుర్తుచేశారు.శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు, భరతుడు, హనుమంతుడి పాలరాతి విగ్రహాలను జైపూర్ నుంచి తీసుకువచ్చినట్లు కూడా చారిత్రక ఆధారాల్లో వివరించబడిందని తెలిపారు. ఒకే ప్రాంగణంలో రామాలయం, శివాలయం ఉండటంతో ప్రతి సంవత్సరం హిందూ పండుగలు, పర్వదినాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఇంతటి విశిష్టమైన చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఆలయాన్ని, దాని ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందని పట్టణవాసులు అభిప్రాయపడ్డారు. తక్షణమే ఆలయ ప్రాంగణంలోని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని, వాటికి ఇచ్చిన అనుమతులను పరిశీలించి రద్దు చేయాలని, ఆలయానికి సంబంధించిన భూములు, ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా చారిత్రక చిలకమఠం రామాలయాన్ని పునర్నిర్మించి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.

స్వామియే శరణం అయ్యప్ప

అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ ఆహ్వానించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి) ఈ నెల 19వ తేదీ గురువారం ఉదయం 9:30 గంటలకు శంభీపూర్‌లోని నివాసంలో శ్రీశ్రీశ్రీ మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవానికి విచ్చేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎర్రవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించాము. కార్యస్థలం: శంభీపూర్ రాజు నివాసం, ఎగ్జిట్ 4ఏమల్లంపేట్. ఆహ్వానించువారు: మీ శంభీపూర్ రాజు (కన్నె స్వామి), ఎమ్మెల్సీ మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు.

నాచారం సెయింట్ పీటర్స్ పాఠశాల ఆవరణలో అయ్యప్ప స్వాములు, హిందూ బంధువుల నిరసన..

యాజమాన్యం దిగిరావడంతో సద్దుమణిగిన వివాదం

నాచారం నవంబర్ 17(ప్రజా జ్యోతి) ?నాచారంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో అయ్యప్ప మాలధారణలో ఉన్న విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుకు నిరసనగా పాఠశాల ఆవరణలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న అయ్యప్ప స్వాములు, హిందూ బంధువులు మరియు స్థానిక బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు తరలివచ్చి యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.?విద్యార్థుల మతపరమైన మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం తగదని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నాచారం స్థానిక ఎస్.హెచ్.ఓ (ఎస్ హెచ్ ఓ) రఘునాథ్ అక్కడికి చేరుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపారు.?ఎస్.హెచ్.ఓ రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల అనంతరం పాఠశాల యాజమాన్యం దిగివచ్చింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని యాజమాన్యం స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వడంతో అయ్యప్ప స్వాములు,బీజేపీ నాయకులు తమ నిరసనను విరమించారు.దీంతో పాఠశాల వద్ద పరిస్థితి సద్దుమణిగింది. ?ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు,అయ్యప్ప స్వాములు మరియు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోతగాని గోపాల్ గౌడ్ బీజేపీ నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి.



తలకొండపల్లిలో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

137 గ్రాముల గంజాయి,బైక్,3 సెల్ ఫోన్లు స్వాధీనం

తలకొండపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై నమ్మదగిన సమాచారం మేరకు తలకొండపల్లి పోలీసులు మంగళవారం మధ్యాహ్నం తలకొండపల్లి ఎక్స్ రోడ్ వద్ద మాటు వేసి బైక్ పై గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకున్నారు.తలకొండపల్లి ఇన్ స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఐ కె.శేఖర్ మరియు సిబ్బంది ఎక్స్ రోడ్ వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 137 గ్రాముల గంజాయి లభించిందని ఎస్ఐ పేర్కొన్నారు.నిందితులు కొంగర తాండకు చెందిన కొల రాహుల్,దేవరీ శివ మరియు గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన సభావత్ సాయికుమార్ గా గుర్తించారు.వారి నుండి 137 గ్రాముల గంజాయి,ఒక బైక్,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ తెలిపారు.గంజాయి ఎక్కడి నుంచి తెచ్చారు,ఎవరికి సరఫరా చేయాలనుకున్నారు,వీరి వెనుక ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.నిందితుల సెల్ ఫోన్ల కాల్ డేటాను కూడా పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మండలంలో ఇటీవల కాలంలో గంజాయి వినియోగం పెరుగుతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా యువత గంజాయికి బానిసలవుతున్నారని,దీంతో చదువు,భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గంజాయి ముఠాలపై నిరంతరం నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా,వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.గంజాయి రవాణా,విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.



మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఇరుకు గల్లీలో 8 అంతస్తుల భవనం.. సెల్లార్ నిర్మాణం!

అధికారుల ధన వ్యామోహమే అక్రమ నిర్మాణాలకు కారణమా?

మాదాపూర్‌లో యథేచ్ఛగా నిర్మాణాలు.. టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై అనుమానాలు







శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.అయ్యప్ప సొసైటీలోని ఓ ఇరుకైన గల్లీలో సెల్లార్‌తో పాటు ఎనిమిది అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారనే అంశం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఇరుకైన రహదారులు, పరిమిత స్థలం ఉన్న ప్రాంతంలో ఇంత భారీ భవనం నిర్మిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకవైపు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ,మరోవైపు క్షేత్రస్థాయిలో నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడుతున్నారా? లేక ఆదేశాలు కాగితాలకే పరిమితమవుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ముడుపుల ఆరోపణలపై విచారణ ఏదీ?

కొన్ని అక్రమ నిర్మాణాల వెనుక సంబంధిత అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉందనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణదారులు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ చర్యలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు.అయితే అధికారులపై వస్తున్న ముడుపుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

మౌలిక సదుపాయాలపై భవిష్యత్తులో భారం!

ఇరుకైన గల్లీలో భారీ భవనం నిర్మిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలతో పాటు డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజన్లు, అంబులెన్సులు భవనం వద్దకు చేరుకోవడం కష్టతరమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

అయ్యప్ప సొసైటీలో నిర్మాణంలో ఉన్న ఎనిమిది అంతస్తుల భవనానికి ఎటువంటి అనుమతులు లేకుండా అంత పెద్ద భవనము నిర్మిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సెల్లార్ నిర్మాణం, భవన ఎత్తు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, ఫైర్ సేఫ్టీ నిబంధనలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని అనుమానాస్పద నిర్మాణాలన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి,నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. డిసి బాలకృష్ణ, ఏసిపి హబీబ్ వర్నిసా, చైన్ మెన్ కుమారస్వామి అక్రమ నిర్మాణాలపై వారిని ప్రశ్నించిన వారి దగ్గర సమాధానాలు లేవని స్థానిక ప్రజలు తెలిపారు.

ఘనంగా బూత్కూరు నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు





ఉప్పల్,నవంబర్ 17, (ప్రజాజ్యోతి): ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ నాయకులు బూతుకూరు నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బూత్కూర్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి, బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ కు సంఘ మహేందర్ కు చిలుకూరి శ్రీకాంత్ బందారం లక్ష్మణ్ గౌడ్ ,ఆకుల చందు,గంధం ప్రవీణ్ గౌడ్ దుసరి వెంకట్ గౌడ్, సంతోష్ ప్రవీణ్ తదితరులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం

మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



ఉప్పల్ నవంబర్ 17 (ప్రజాజ్యోతి): ఉమ్మడి చిలికానగర్ డివిజన్లోని చిలకానగర్ ప్రాంతంలో నివసించే లలిత కల్పన ఆదినారాయణ లకు బీరప్ప గడ్డలో నివసించే లక్ష్మణ్ లకు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసు కొని ఆపరేషన్ నిమిత్తం వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.అనంతరం మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వారికి ఆపరేషన్ నిమిత్తం కావాల్సిన సహాయం అందిస్తానని తెలుపుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తొందరగా బాధితులకు ఇప్పించే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, యాదగిరి పోచయ్య, బీరప్ప గడ్డ భాస్కర్ బంటి గౌడ్ తిరుపతి యాదవ్ మొదలగువారు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమంపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి.. హామీల అమలు కోసం 62 రోజులుగా అల్వాల్‌లో దీక్షలు



అల్వాల్ నవంబర్ 17(ప్రజా జ్యోతి) తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 62వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని దీక్షా శిబిరం వేదికగా నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా, వారి కోసం ప్రత్యేక సంక్షేమ విధివిధానాలను వెంటనే ఖరారు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేసి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. 62వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా పి. శ్రీనివాస్ గౌడ్ దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పాటోళ్ల సురేందర్ రెడ్డి, డోలి సుధీర్, ముత్యాలు, అనిల్ రాజు, సంగమేశ్వర్, రామయ్య, సాయి రెడ్డి, మహేష్, రాము తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

ఎట్టి పరిస్థితుల్లోను పవర్ గ్రిడ్ ప్రాజెక్టును రానివ్వం

మండల బిఆర్ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్ భాష

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం

త్వరలోనే గులాబీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతాం

చెత్త డంపింగ్ యార్డ్ ను పార్టీలకు అతీతంగా వ్యతిరేకించాలి

మండల వ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేస్తాం

యాచారం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): దాదాపు రోజు 300 లారీలు, 700 టన్నుల చెత్తను తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని కాలుష్య కారకంగా మారిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వబోమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష స్పష్టం చేశారు. యాచారంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలసి రమేష్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాచారం రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేయనున్న శ్రీ వెంకటేశ్వర పవర్ గ్రిడ్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని చెప్పారు.ఈ ప్రాంతాన్ని కాలుష్యమయం చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రజారోగ్య దృష్ట్యా చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై స్థానిక ఎమ్మెల్యే



స్పందించకపోవడం హాస్యస్పదమన్నారు. ఒకవైపు ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రభుత్వం దోచుకుంటుంటే మరోవైపు పవర్ గ్రిడ్ ప్రాజెక్టుతో ప్రజా జీవితాలు నాశనం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై మండల వ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేస్తామని ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా చెత్త డంపింగ్ యార్డ్ ను పార్టీలకు అతీతంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని ఈ ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తొందరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, రాజు నాయక్, ఓరుగంటి యాదయ్య, బండి మీద కృష్ణ, సర్పంచులు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నాళ్ల నిరీక్షణ...ఎట్టకేలకు వెల్జాల్ కు పీఏసీఎస్ మంజూరు

తలకొండపల్లి మండలానికి కొత్త పీఏసీఎస్..వెల్జాల్ గ్రామానికి ప్రభుత్వ అనుమతి?

తలకొండపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు విశ్వసనీయ సమాచారం అందింది.అదేవిధంగా జిల్లాలోని కడ్తాల్ గ్రామంతో పాటు,మాడుగుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో కూడా నూతన పీఏసీఎస్ ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.ఈ మూడు గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా పీఏసీఎస్ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం రైతులు రుణాలు,ఎరువులు,విత్తనాల కోసం పక్క గ్రామాల్లోని సొసైటీలకు వెళ్లాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు పంట సీజన్ లో సకాలంలో రుణాలు,ఎరువులు అందక



నష్టపోతున్నారు.నూతన పీఏసీఎస్ లు ఏర్పాటు కావడంతో ఆయా గ్రామాల రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ సంబంధిత సేవలు స్థానికంగా అందుబాటులోకి రానున్నాయి.దీంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు,పంట బీమా,రైతుబంధు వంటి పథకాలకు సంబంధించిన సేవలు కూడా గ్రామంలోనే పొందే అవకాశం కలుగుతుంది.పీఏసీఎస్ ల ఏర్పాటుతో సహకార వ్యవస్థ రైతులకు మరింత చేరువ కానుంది.గ్రామంలోనే సొసైటీ



రావడంతో రైతులకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయంపై వెల్జాల్,కడ్తాల్,ఇర్విన్ గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ చిరకాల కోరిక నెరవేరిందని,త్వరలోనే పీఏసీఎస్ లు ప్రారంభమై సేవలు అందుబాటులోకి రావాలని కోరుతున్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల అధికారిక ప్రతులు అందిన తర్వాత పీఏసీఎస్ ఏర్పాటుకు సంబంధించి పూర్తి వివరాలు,కార్యాచరణ వెల్లడికానున్నాయి.

ఏబీవీపీలో సుదీర్ఘ సేవలు.. బీజేవైఎంలో కీలక బాధ్యతలు

బీజేవైఎం తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా కట్టుమల్ల విజయ్

తలకొండపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) భారతీయ జనతా పార్టీ యువజన విభాగమైన బీజేవై తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా కట్టుమల్ల విజయ్ నియమితులయ్యారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ,విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించి ప్రజా సేవలో చురుకైన పాత్ర పోషించిన కట్టుమల్ల విజయ్ సేవలను గుర్తించి బీజేపీ ఈ బాధ్యతను అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థి దశ నుంచే సంఘ్ పరివార్ భావజాలంతో ఆకర్షితుడైన విజయ్, ఏబీవీపీలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ కళాశాలల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారు.ఫీజుల సమస్య,స్కాలర్ షిప్ లు,పరీక్షల్లో అవకతవకలు,కళాశాలల్లో మౌలిక సదుపాయాల లేమి వంటి అంశాలపై అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేయడం, ఆందోళనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.కేవలం విద్యార్థి సమస్యలకే పరిమితం కాకుండా, గ్రామాల్లో సేవా కార్యక్రమాలు,రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలిచారు.ముఖ్యంగా తలకొండపల్లి మండలంలో యువతను సంఘటితం చేయడంలో,పార్టీ కార్యక్రమాలను గ్రామగ్రామానికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా తనపై నమ్మకంతో బీజేవైఎం తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన తల్లోజు ఆచారికి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహకి,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బక్కి కుమార్ కి,బీజేపీ మండల అధ్యక్షులు నీలకంఠ పాండుకి, బీజేవైఏం జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ కి మరియు పార్టీ పెద్దలందరికీ కట్టుమల్ల విజయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అప్పగించిన



బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ,యువతను సంఘటితం చేస్తూ కల్వకుర్తి గడ్డపై ఆచారి నాయకత్వంలో బిజెపి గెలుపుకై,పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని కట్టుమల్ల విజయ్ ఈ సందర్భంగా తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో బీజేవైఎం కమిటీలను బలోపేతం చేసి,నిరుద్యోగ యువత సమస్యలు, ఉపాధి అవకాశాలు,స్కిల్ డెవలప్ మెంట్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు.యువత శక్తిని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.విజయ్ నియామకం పట్ల మండల బీజేపీ,బీజేవైఎం,ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

తిమ్మాపూర్ శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మరో ముందడుగు

ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఏర్పాట్లు షురూ.. కరీంనగర్‌కు వెళ్లిన గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు

ధ్వజస్తంభం అందజేస్తున్న దాత గాదె సుధీర్ రెడ్డికి గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు



కొత్తూరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి) కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయానికి నూతన ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రామ పెద్దలు,దేవాలయ అర్చకులు కలిసి కరీంనగర్‌కు వెళ్లారు. ధ్వజస్తంభం తయారీకి సంబంధించి ఆర్డర్ ఇచ్చేందుకు వారు కరీంనగర్ పర్యటన చేపట్టారు.గ్రామంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన జరగడం గ్రామ ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత చేకూరనుందని తెలిపారు. భక్తుల సహకారం, గ్రామస్తుల ఐకమత్యంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు.ధ్వజస్తంభ దాతకు తిమ్మాపూర్ గ్రామం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ఈ పవిత్రమైన కార్యక్రమానికి ముందుకొచ్చి ధ్వజస్తంభాన్ని సమకూర్చేందుకు సహకరిస్తున్న తిమ్మాపూర్ గ్రామ వాస్తవ్యులు గాదె సుధీర్ రెడ్డికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయ అభివృద్ధి పట్ల భక్తిశ్రద్ధలతో ముందుకు వచ్చి ధ్వజస్తంభం అందించేందుకు సహకరించడం అభినందనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. దేవాలయాల అభివృద్ధికి దాతలు అందించే సహకారం సమాజంలో ఆధ్యాత్మికతను, భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గాదె సుధీర్ రెడ్డి అందిస్తున్న ఈ సహకారం తిమ్మాపూర్ గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం విజయవంతంగా పూర్తికావాలని, శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్, కుమ్మరిగూడ గ్రామానికి చెందిన పీర్లగూడెం మహేష్ గౌడ్,కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన బ్యాంక్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల పూజలతో సమాజానికి మేలు జరగాలి

కన్నె స్వామి తాండ్ర ధనుంజయ్

కన్నె స్వామిని ఆశీర్వదించిన గురు స్వామి చందర్ నాయర్



యాచారం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): అయ్యప్ప స్వాముల పూజలతో ఆధ్యాత్మిక భక్తి భావం వెల్లివిరుస్తుంది. మొదటిసారిగా అయ్యప్ప మాలను ధరించిన కన్నె స్వామి తాండ్ర ధనుంజయ్ మండల కేంద్రంలోని తిరుమలేశుని గుట్ట వద్ద అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు నియమనిష్టలతో కఠిన దీక్షలు చేపట్టి పూజలు నిర్వహిస్తున్నారని ధనుంజయ్ స్వామి పేర్కొన్నారు. అయ్యప్ప స్వాముల పూజలతో సమాజానికి మేలు జరగాలని, భక్తిభావంతో శాంతియుత సమాజం నెలకొనాలని ఆకాంక్షించారు. మొదటిసారి అయ్యప్ప మాలను ధరించిన కన్నె స్వామి ధనుంజయ్ ను, కుటుంబ సభ్యులను గురుస్వామి శ్రీశ్రీశ్రీ హరిహర పుత్రుడు చందర్ నాయర్ గురుస్వామి పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

చిన్నారి రిత్వికకు జన్మదిన ఆశీస్సులు అందించిన కల్వకుంట్ల కవిత



తలకొండపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే సాయి శశిరేఖ దంపతుల కుమార్తె చిన్నారి రిత్విక జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మంగళవారం వద్దే సాయి కుటుంబ సమేతంగా రాష్ట్ర టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాద్లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.చిన్నారి రిత్విక పుట్టినరోజు సందర్భంగా కల్వకుంట్ల కవిత స్వయంగా కేక్ కట్ చేయించి,చిన్నారికి మిఠాయి తినిపించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.తమ బిడ్డ పుట్టినరోజున కవిత ఆశీర్వదించడం ఎంతో సంతోషంగా ఉందని వద్దే సాయి దంపతులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల అరెస్టులను నిలిపివేయాలి.. సమస్యలను పరిష్కరించాలి

బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల అరెస్టులు అప్రజాస్వామికం

అరెస్టు చేసిన ఉపాధ్యాయులను తక్షణమే విడుదల చేయాలి

ఉద్యోగ భద్రత, 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తమ న్యాయమైన హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతుంటే వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి గొంతు నొక్కేలా అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడటం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మోడల్ స్కూళ్ల విలీన ప్రక్రియపై ఉపాధ్యాయుల ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

అరెస్టు చేసిన ఉపాధ్యాయులను విడుదల చేయాలి

ఉపాధ్యాయుల అరెస్టులు, నిర్బంధాలను తక్షణమే నిలిపివేసి, ఇప్పటికే అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉద్యమాలను అణచివేసే ధోరణిని విడనాడాలని సూచించారు.

ఉపాధ్యాయుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని మల్క కొమరయ్య స్పష్టం చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు.



అవినీతికి కేరాఫ్ గా..తెలంగాణలో కాంగ్రెస్ పాలన

రాష్ట్రంలో స్కాములు, పర్సెంటేజీల పాలన నడుస్తోంది

మీ సొంతపార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారు

జడ్చర్ల ఎమ్మెల్యే వ్యాఖ్యలే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం

మీనా అనిరుద్ రెడ్డి అవినీతి వ్యాఖ్యలపై తనదైన శైలిలో స్పందించిన బీజేపీ నేత

ఇదేనా మీరు చెబుతున్న ప్రజాపాలన అంటే..?

సీఎం రేవంత్ రెడ్డికి స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి సూటి ప్రశ్న ప్రజలకు రేవంత్ సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ అవినీతి లేని కాంగ్రెస్ పాలనను ఊహించుకోలేమన్నారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కీర్తిరెడ్డి జుటూరు. తాజాగా అది మరోసారి రుజువైందన్నారామె. తాజాగా ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేకుండా ఏ చిన్న పని జరగడం లేదంటూ.. జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే జె. అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కీర్తిరెడ్డి తమదైన శైలిలో స్పందించారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏపని జరగాలన్నా చేతులు తడపాల్సిందేనని సొంతపార్టీ ఎమ్మెల్యేనే బహిరంగంగా చెబుతున్నారంటే.. క్షేత్రస్థాయిలో కమీషన్ల వ్యవహారంర ఏస్థాయిలో ఉందో అర్థమైపోతుందన్నారు.

దీనికేం చెబుతారు..

ఈ విషయాలను ప్రతిపక్ష పార్టీగా బీజేపీ చెబుతుంటే.. అంతా ట్రాష్, తప్పుడు ఆరోపణలఅని కొట్టేపారేసే రేవంత్ రెడ్డి.. మీ సొంతపార్టీ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. స్వయంగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఈ అవినీతి జరుగుతున్న తీరుపై చేసిన ఆరోపణలు చేస్తుంటే.. అందుకు బాధ్యులు మీరు కాదా? అని ప్రశ్నించారు కీర్తిరెడ్డి.

విజన్ లేదు.. డైరెక్షన్ లేదు

రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి పాలనపై, అడ్మినిస్ట్రేషన్ పై పట్టులేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. అవినీతిని అరికట్టి, పారదర్శక పాలన అందించడం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యతని గుర్తుచేశారు. ఎమ్మెల్యేఅనిరుద్ రెడ్డి చేసిన ఈ ఆరోపణలపై తక్షణమే స్పందించి స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి, వారి



హోదాతో సంబంధం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కీర్తిరెడ్డి.

మా మోదీని చూసి నేర్చుకో..

అంతేకాందు 13 ఏళ్లుగా దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న మోదీని చూసి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలన్నారు. తెలంగాణలో రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కారేనన్న కీర్తిరెడ్డి..అవినీతి రహితమైన పాలన కావాలనుకుంటే.. మోదీ నాయకత్వానికి మద్దతు పలకాలని అనిరుద్ రెడ్డికి సలహా ఇచ్చారామె.

ఖేతీ బచావో అభియాన్‌తో రైతులకు అవగాహన

తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తల సూచనలు

వరి గడ్డిని కాల్చకుండా పశువుల మేతగా వినియోగించుకోవాలి



మొయినాబాద్: నవంబర్ 17 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని ఆమ్డాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఖేతీ బచావో అభియాన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, వాతావరణ ఆధారిత వ్యవసాయం, నీటి సంరక్షణ, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. ఎస్.కె. బాల్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో హెచ్చుతగ్గులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాలని, తక్కువ నీటితో పండించే స్వల్పకాలిక పంటలను ఎంచుకోవాలని సూచించారు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (హార్టికల్చర్) డా. ఏ.జి.కె. రెడ్డి మాట్లాడుతూ భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కూడా సహకారం అందిస్తోందని వివరించారు. అనంతరం వరి కోతల తర్వాత మిగిలే గడ్డిని కాల్చడం వల్ల పర్యావరణానికి, నేల సారానికి నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. వరి గడ్డిని పశువుల మేతగా వినియోగించుకోవడంతో పాటు, నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్‌గా ఉపయోగించుకోవాలని సూచించారు. గడ్డిని వృథా చేయ శాస్త్రవేత్త శ్రీ త్రిదేవ్ ఘోష్ రైతులకు వ్యవసాయ సంబంధిత అంశాలపై పలు సూచనలు చేశారు. మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారి దీన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించుకోవాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకొని పంట



దిగుబడులు, రైతుల ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వనరుల సంరక్షణతో పాటు స్థిరమైన వ్యవసాయ విధానాలను అలవర్చుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.

మెరుగైన వైద్యం కోసం అర్హులైన ప్రతీ ఒక్కరూ

ఎల్ఓసి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి) చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన గొరస రామలింగా చారి తండ్రి సుబ్రమణ్యం ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రామలింగ చారికి రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు) మంజూరు చేయించగా ఇందుకు సంబంధించిన ఎల్వోసీ పత్రాలను పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్ తాళ్లూరి, ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

నేడు సంగారెడ్డిలో జరిగే 11వ మహాసభలను విజయవంతం చేద్దాం

దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్ పిలుపు

బోయిన్ పల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి



సంక్షేమ పథకాలు అమలు చేయాలని, జర్నలిస్టుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 11వ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులు కల్పించి, జర్నలిజం రంగానికి వారు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా దళిత జర్నలిస్టు ఫోరం గౌరవ సలహాదారులు, మంత్రులు దామోదర రాజనర్సింహా, వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్ రావు, జగ్గారెడ్డి తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు మీసాల ఎల్లేష్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ ఈ మహాసభలకు తరలివచ్చి ఐక్యతను చాటాలని, 11వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్ 11 నుంచి హైదరాబాద్ కామిక్ కాన్



జూబ్లీహిల్స్,నవంబర్17 (ప్రజాజ్యోతి) : నగరంలోని పాప్ కల్చర్, యానిమేషన్ అభిమానులను ఉర్రూతలూగించేందుకు 'హైదరాబాద్ కామిక్ కాన్' సిద్ధమవుతోందని నిర్వాహకులు పేర్కొన్నారు. డిసెంబర్ నెలలో జరగనున్న ఈ మెగా ఈవెంట్‌కు ముందస్తు ప్రచారంలో భాగంగా, కామిక్ కాన్ ఇండియా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని కిస్సా కాఫీ హౌస్‌లో ప్రత్యేక 'కాస్ప్లే మాస్టర్‌క్లాస్' నిర్వహించారు. ఈ వేదుకకు స్థానిక యువత, కాస్ప్లే కళాకారుల నుంచి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన భరత్, ఫోమ్ ఆర్మర్ , ప్రాప్ మేకింగ్‌లో తనకున్న దాదాపు పదేళ్ల అనుభవాన్ని ఔత్సాహికులతో పంచుకున్నారన్నారు. తమకు ఇష్టమైన సూపర్ హీరోలు, యానిమే పాత్రల రూపాలను అత్యంత సహజంగా, సృజనాత్మకంగా ఎలా తీర్చిదిద్దుకోవాలో కళాకారులు ఈ సందర్భంగా వివరించారన్నారు. కేవలం దుస్తుల ఎంపిక మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉండే ఆలోచన, శ్రమ, సాంకేతిక నైపుణ్యాలు, తక్కువ ఖర్చుతో అద్భుతమైన ప్రాప్స్ (వస్తువులు) తయారు చేసే పద్ధతులపై యువతకు అవగాహన కల్పించారన్నారు. క్రంచీరోల్ భాగస్వామ్యంతో మారుతి సుజుకి సమర్పిస్తున్న 'హైదరాబాద్ కామిక్ కాన్' ప్రధాన వేడుకలు డిసెంబర్ 11 నుంచి 13 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో అంగరంగ వైభవంగా జరగనున్నాయని తెలిపారు.

తాండూరు మండలానికి 978 చేయూత పింఛన్ల మంజూరు

నేడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

వివరాలు వెల్లడించిన ఎంపీడీవో విశ్వప్రసాద్



తాండూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నూతనంగా అందిస్తున్న చేయూత పింఛన్లను అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మంజూరు చేసిందని తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తాండూర్ మండలంలోని 33 గ్రామాలకు చెందిన అర్హులైన 978 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. నేడు తాండూర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపికైన లబ్ధిదారులతోపాటు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



బంట్వారం నవంబర్ 17 (ప్రజాజ్యోతి): అర్హులైన పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు, మంగళవారం ఆయన బంట్వారం మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,,,, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు, పింఛన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్ పోచారం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం వెంకటేశం, నుర్నంపల్లి నర్సింలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో రాములు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడవి ఆముద కాయలు తిని 9 మంది విద్యార్థులకు అస్వస్థత

ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి





పరిగి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): పాఠశాల ఆవరణలో ఉన్న అడవి ఆముద కాయలు తిని తొమ్మిది మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన పరిగి మండలం ఇబ్రహీంపూర్ తండాలో చోటుచేసుకుంది. రూప్‌సింగ్ నాయక్ తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అడవి ఆముద కాయలను విద్యార్థులు తినడంతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు విద్యార్థులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని, అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై నేడు మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ

సిబ్బందికి ఈ శిక్షణలో పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తాం

తలకొండపల్లి ఎంపీడీవో సీతారామమ్మ



తలకొండపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా (రూ.5 లక్షల జీవితబీమా) పథకం స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ప్రారంభం కానున్న నేపథ్యంలో క్యాంప్ ఇన్‌ఛార్జ్‌లు,క్యాంప్ సూపర్‌వైజర్లు ,పంచాయతీ కార్యదర్శులు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తలకొండపల్లి ఎంపీడీఓ సీతారామమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఈ శిక్షణ జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండేలా శిబిరాల ఏర్పాటు,దరఖాస్తుల స్వీకరణ,కుటుంబాన్ని పోషించే 18-59 ఏళ్ల వయస్సు గల సభ్యుడి ఆధార్ ఆధారిత వయస్సు ధృవీకరణ,ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియపై సిబ్బందికి ఈ శిక్షణలో పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తామన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా అందేలా ఈ శిక్షణ మరియు క్యాంపుల వివరాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేలా మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని కోరారు.

సంక్షేమ పథకాలతో భరోసా కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లను పంపిణీ

అర్హులంతా సంక్షేమ ఫలాల లబ్ధి పొందేలా చర్యలు

మండలంలో 682 నూతన చేయూత పింఛన్లు మంజూరి



యాచారం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో అర్హులందరికీ భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. యాచారం మండలానికి చెందిన 24 గ్రామాల్లో 682 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. మంజూరైన పింఛన్లను ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎప్పుడెప్పుడా అని పింఛన్ల కోసం ఎదురుచూస్తుండడంతో నూతన చేయూత పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. నూతన పింఛన్లతో లబ్ధిదారులకు ఆర్థిక వెసులుబాటు కలిగించేలా పింఛన్లు దోహదపడతాయని చెప్పారు. ఏళ్ల తరబడిగా గతంలో పింఛన్ల కోసం ఎదురు చూసేవారని అర్హులైన వారందరికీ చేయూత పింఛన్లు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. అర్హులంతా సంక్షేమ ఫలాల లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్ని వర్గాల ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచేలా అభివృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి, పలువురు అధికారులతో పాటు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నవంబర్ 19న ప్రారంభించనున్నాం

ఏ ఒక్క తెలంగాణ కుటుంబం ఆర్థిక భద్రత లేక ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) తెలంగాణలో ఎ ఒక్క కుటుంబం ఆర్థిక భద్రత లేక ఇబ్బంది పడకూడదన్నదే తమ లక్ష్యమని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు పేద,మధ్య,ధనిక తేడా లేకుండా రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే సరికొత్త ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి నవంబర్ 19న శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమెను స్మరిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుందని అన్నారు."భారతదేశ శక్తికి ప్రతీక స్త్రీ.సొంత సామర్థ్యం,బలమైన వ్యక్తిత్వంతోనే మహిళలకు విముక్తి" అంటూ అతివలకు తిరుగులేని స్ఫూర్తినిచ్చిన ఉక్కు మహిళ,దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.గత ప్రభుత్వం కేవలం భూమి ఉన్న వారికి మాత్రమే రైతు బీమా ఇచ్చిందని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా తీసుకురావడం స్వాగతించాల్సిన విషయమన్నారు.ఈ పథకం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో కూడా ఆ కుటుంబానికి అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల కుటుంబ పెద్ద ఒకరిని ఈ పథకం కింద నమోదు చేసుకుంటారని,ఆధార్ ఆధారిత ధృవీకరణతో గ్రామాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఎవరూ మిగిలిపోకుండా చూడాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాల్లో ఇది మరో కీలక అడుగు అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు,మహిళలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం,యువతకు ఉపాధి,స్కిల్ డెవలప్‌మెంట్,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఈ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను,పార్టీ కార్యకర్తలను కోరారు.ఈ గొప్ప పథకాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు,ఎంపీలకు,సహచర ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ



సోమాజిగూడ,నవంబర్17(ప్రజాజ్యోతి) : తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు, విశిష్ట అతిథుల సమక్షంలో ఈ కార్యక్రమం సృజనాత్మకత, వినోదం, స్ఫూర్తిదాయక అంశాలతో ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వినోద్ కె. అగ్రవాల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అతిథులుగా బంజారాహిల్స్ స్టార్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, జాయింట్ రీప్లేస్‌మెంట్ నిపుణులు డాక్టర్ జి. వేద ప్రకాష్, స్నేహ బంగ్, ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత శ్యామ్ సుందర్‌జీ లోయా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ సి ఎస్ సీఈఓ, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, ఉపాధ్యక్షులు నరేష్ రాఠీలతో పాటు బోర్డు సభ్యులు అలీమ్ బేగ్, మనోజ్ రూపాని, శివ్ రతన్, ఎండి. అమిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపాలి అగర్వాల్, స్నేహ బంగ్ మాట్లాడుతూ చిన్నారుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేలా స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. ఈ వేడుకలలో కుమారి కృష్ణ కమల్ కిశోర్ బంగ్ చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం తొమ్మిది నెలల వయసులోనే 'స్పాస్టిక్ డిప్లెజిక్ సెరిబ్రల్ పాల్సీ' వ్యాధి బారిన పడిన ఆమె, తన అకుంఠిత దీక్ష, పట్టుదలతో పాటు తల్లి డాక్టర్ మీరా బంగ్ అందించిన నిరంతర ప్రోత్సాహంతో శారీరక, విద్యాపరమైన ఎన్నో సవాళ్లను అధిగమించిన తీరును వివరించారు.

పీఆర్సీ రిపోర్టును వెంటనే తెప్పించి ప్రకటించాలి

పెండింగ్ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాములయ్య



తలకొండపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని పీఆర్సీని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాములయ్య మంగళవారం డిమాండ్ చేశారు.విద్యారంగంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ తలకొండపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా ఎం.విష్ణుమూర్తి,ప్రధాన కార్యదర్శిగా వి.బాల్ కోటి,ఉపాధ్యక్షులుగా ఎం.రమేష్, లక్ష్మీబాయి,కోశాధికారిగా సయ్యద్,ఓటీటీ కన్వీనర్ గా ప్రభుదాస్,ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ గా బి.లక్ష్మణ్, కార్యదర్శులుగా మనోజ్ కుమార్, బాలకృష్ణ,హరిలాల్, రవి,శ్రీనివాస్,పాండు, పూజశ్రీ ఎన్నికయ్యారు.తలకొండపల్లి కాంప్లెక్స్ కన్వీనర్లుగా రవి,బాలకృష్ణ, హరిలాల్, సాయికుమార్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి,విద్యారంగ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

అయ్యప్ప స్వాములకు ప్రారంభమైన అన్నప్రసాద వితరణ

ఎనిమిదేళ్లుగా నిరంతర అన్నదాన కార్యక్రమం

రోజూ 300 నుంచి 500 మంది స్వాములకు అన్నప్రసాదం



బోయినపల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): కార్తీక మాసం ప్రారంభం, అయ్యప్ప స్వాముల 41 రోజుల మండల దీక్షల నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అయ్యప్ప స్వాములు, భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బోయినపల్లిలోని రాయల్ ఎన్క్లేవ్ అయ్యప్ప తీర్థ క్షేత్రం ప్రాంగణంలో ఆలయ ఛైర్మన్ కపిల్ బారాబరీ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ ప్రసాద్ నంబూద్రి మాట్లాడుతూ.. మండల దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆలయ ఛైర్మన్ కపిల్ బారాబరీ మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా దాతల సహాయ సహకారాలతో ప్రతిరోజూ 300 నుంచి 500 మంది అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం బోయినపల్లి మార్కెట్ యార్డు, తిరుమలగిరి ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చే అయ్యప్ప మాలధారులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.నగరంలోని అయ్యప్ప స్వాములతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఈ అన్నప్రసాద వితరణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలయ అభివృద్ధికి భక్తులు వస్తు రూపంలో, నగదు రూపంలో విరాళాలు అందించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అయ్యప్ప స్వాములు, భక్తులు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కపిల్ బారాబరీ విజ్ఞప్తి చేశారు.

పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా

. 69 మంది లబ్ధిదారులకు రూ.33.42 లక్షల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

. చెక్కులు అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్ పల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, ఆపద సమయంలో అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతోందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ 69 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,42,500 విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్య ఖర్చులు భారంగా మారకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.నేడు 69 మంది లబ్ధిదారులకు రూ. 33.42 లక్షల విలువైన చెక్కులు అందించడం సంతోషంగా ఉందన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వైద్య సహాయం కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తన క్యాంపు కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణిపై ఏసీబీ కేసు

రూ.6.76 కోట్లకు పైగా ఆదాయానికి మించిన ఆస్తులు గుర్తింపు

గతంలో రూ.75 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారిణి

మొయినాబాద్: నవంబర్ 17 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారిణి గుండు వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. రంగారెడ్డి జిల్లా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన సోదాల్లో సుమారు రూ. 6.76 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. తెలిసిన ఆదాయ వనరులకు మించి అక్రమ మార్గాల్లో ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.

ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు

అవినీతి నిరోధక చట్టం–1988లోని సెక్షన్ 13(1)(బి) రెడ్‌విత్ 13(2) కింద కేసు నమోదు చేసిన అధికారులు 16–11–2026న ఆమె నివాసం, కార్యాలయంతో పాటు బంధువులు, సన్నిహితులు, అనుమానిత బినామీలకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో 283.11 చదరపు గజాల విస్తీర్ణంలో రెండు ఖాళీ ప్లాట్లు, జనగామ జిల్లా పాలకుర్తిలో 424 చదరపు గజాల మరో ఖాళీ స్థలాన్ని గుర్తించారు. వీటి విలువ రూ. 87.67 లక్షలుగా అంచనా వేశారు. రంగారెడ్డి జిల్లా అత్తాపూర్‌లో రూ. 63 లక్షల విలువైన నివాస ఫ్లాట్‌తో పాటు జీ+2 అంతస్తుల భవనాన్ని గుర్తించారు. ఈ భవనం విలువ సుమారు రూ. 2.45 కోట్లుగా పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలంలో 1.10 ఎకరాల వ్యవసాయ భూమిని కూడా గుర్తించారు. దీని విలువ రూ. 29.70 లక్షలుగా అంచనా వేశారు. అయితే వీటి మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

షేర్లలో రూ. 1.30 కోట్ల పెట్టుబడులు

సోదాల్లో రూ. 5,47,500 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ. 7,97,238 నిల్వలు, సుమారు 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు గుర్తించారు. మహబూబ్‌నగర్‌లోని తుల్జా భవానీ వైన్స్‌లో రూ. 50 లక్షల పెట్టుబడులు, షేర్లలో రూ. 1.30 కోట్ల పెట్టుబడులు ఉన్నట్లు గుర్తించారు. మహీంద్రా శఖఎ700, హ్యుందాయ్ క్రెటా కార్లతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను కూడా గుర్తించారు. మొత్తం వాహనాల విలువ రూ. 50 లక్షలుగా, గృహోపకరణాల విలువ రూ. 5.10 లక్షలుగా అంచనా వేశారు. ఇలా మొత్తం ఆస్తుల విలువ రూ. 6,76,45,738గా ఏసీబీ అధికారులు వెల్లడించారు.

గతంలో రూ. 75 వేల లంచం కేసు

ఇదిలా ఉండగా, గతంలో 30–09–2026న కూడా గుండు వాణి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మొయినాబాద్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న సమయంలో పంచాయతీ కార్యదర్శి ద్వారా రూ. 75 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా అధికారులు



రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 29/=జు–జ=2/2026 కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆమె న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిందితురాలిని పీటీ వారెంట్‌పై హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది.

జై శ్రీరామ్ శబరిమల మహా పాదయాత్రతో అయ్యప్ప స్వామి దర్శనం

38 రోజులు.. 1,250 కిలోమీటర్ల ఆధ్యాత్మిక ప్రయాణం

150 మంది స్వాములకు మంగళవారం అయ్యప్ప దర్శనం

అజీజ్‌నగర్ అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర







మొయినాబాద్: నవంబర్ 17 (ప్రజా జ్యోతి) అయ్యప్ప స్వామి దర్శనమే లక్ష్యంగా చేపట్టిన జై శ్రీరామ్ పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి సుమారు 150 మంది అయ్యప్ప స్వాములు పాదయాత్ర చేపట్టారు. అక్టోబర్ 11న అజీజ్‌నగర్ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర భక్తిశ్రద్ధలు, నియమ నిష్ఠల మధ్య కొనసాగింది. స్వాములు స్వామి నామస్మరణ చేస్తూ ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నారు. మొత్తం 38 రోజుల పాటు సుమారు 1,250 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి మంగళవారం అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. సుదీర్ఘ పాదయాత్రలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నప్పటికీ భక్తితో ముందుకు సాగి తమ లక్ష్యాన్ని చేరుకున్నారు. అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి మార్గదర్శకత్వంలో 150 మంది స్వాములు ఐకమత్యంతో యాత్రను పూర్తి చేసుకోవడం విశేషంగా నిలిచింది. మంగళవారం అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవడంతో స్వాములు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి అల్లం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 38 రోజుల పాటు సాగిన పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యాత్రలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

హాల్కోడ్ -- నవాంద్గి వరకు బీటీ రోడ్డు పనులు పూర్తి

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కలెక్టర్ దీపక్ తివారి అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ కి కర్ణాటక వాసుల ఘన సన్మానం

పోతుగంటి, జట్టూరు, సోలాయిపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి





బషీరాబాద్ నవంబర్ 17 ప్రజాజ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం హాల్కోడ్ నుంచి నవాంద్గి వరకు బీటీ రోడ్డు పనులు పూర్తికావడంతో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం బషీరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ ని కర్ణాటక ప్రాంతానికి చెందిన పోతుగంటి వెంకట్ రెడ్డి, హాల్కోడ్ మాణిక్ రెడ్డి, నాగిరెడ్డి, అమృతయ్య గౌడ్, మున్యాయ గౌడ్ తదితరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోతుగంటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. హాల్కోడ్ నుంచి నవాంద్గి వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో తమ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడిందని తెలిపారు. రహదారి నిర్మాణంతో ప్రయాణికులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కర్ణాటక ప్రాంతంలోని పోతుగంటి, జట్టూరు, సోలాయిపేట గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కోరారు. విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, నిత్యం ప్రయాణించే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యమ బాట పట్టిన ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాడుతాం



తాండూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి :- తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టారు. వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

శంషాబాద్ అనాథ ఆశ్రమానికి సర్పంచ్ లావణ్య మోహన్ సహాయం

అనాథ పిల్లలకు అండగా నిలిచిన దుర్గం చెరువు సర్పంచ్



మోమిన్ పెట్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట్ మండలం, దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ మానవతా దృక్పథంతో శంషాబాద్‌లోని అనాథ ఆశ్రమాన్ని సందర్శించి అక్కడి అనాథ పిల్లలకు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులతో కొంత సమయం గడిపి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు తన వంతు సహాయాన్ని అందించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆప్యాయతతో పలకరిస్తూ పిల్లల్లో ఆనందాన్ని నింపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారికి, అనాథ పిల్లలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని సర్పంచ్ లావణ్య మోహన్ ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డు సభ్యుడు ఆనందం, ప్రజా జ్యోతి రిపోర్టర్ సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు ఆలయాలు

టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి

ఎల్లమ్మ గుడి నిర్మాణానికి రూ. 50వేల విరాళం అందజేత



యాచారం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): గుడులు దేవాలయాల నిర్మాణాలు ప్రజల్లో భక్తుల్లో భక్తి భావం పెంపొందించడానికి దోహదపడుతాయని టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తాడిపర్తిలో ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం నిరంజన్ రెడ్డి రూ. 50 వేల విరాళం గుడి నిర్మాణ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. నూతన నిర్మాణాలతో గుడులు, దేవాలయాలను సందర్శించడం ద్వారా ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని, ధ్యానం మానసిక స్థైర్యాన్ని కలిగిస్తాయని నిరంజన్ రెడ్డి చెప్పారు. మానవ ఆధ్యాత్మిక దైనందిన జీవితానికి ఆలయాలు నిలయాలని ఆధ్యాత్మిక చింతనకు ఉపయుక్తంగా ఉండేవి గుడులు దేవాలయాలే అని చెప్పారు. ముమ్మందు గుడి నిర్మాణంలో సహకరించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముప్పిడి రమేష్, నాయకులు సురేష్ మల్లారి, చిరంజీవి, శ్రీధర్, జంగయ్య, సురేష్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను చెత్తబుట్టలో వేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వికారాబాద్

పట్టణ కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మెన్యూ పోస్టో విడుదల చేసి 3 సంవత్సరాలు పూర్తి చేసి నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మధ్యపెట్టి ప్రజలకు కావలసిన ఏ ఒక్క హామీ కూడా అమలుచేయకుండా తెలంగాణ ప్రజలకు కావలసిన పథకాలు కానీ రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, పెన్షన్లు, ఇలా ఎన్నో అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 3 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఒక్క పనికూడా చేయకుండా ఇప్పటికీ బి ఆర్ ఎస్ హయంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్ సొంత జిల్లా కేంద్రంనుండి సీఎం, స్పీకర్ ఉండి కూడా ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు. మళ్ళీ మీరు ప్రజల దగ్గరకు ఎలా వెళ్ళి ఓట్లు అడుగుతారు మీ కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోకి రానిచే పరిస్థితి లేదంటున్నారు.

రూఫ్ పున: ప్రారంభం పథకం అమలు

హైదరాబాద్ : గతంలో వివిధ కారణాలతో మధ్యలోనే ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'రూఫ్ పునఃప్రారంభం' అనే ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా చేపట్టిన ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గెజిటెడ్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో 2006 నుంచి 2013 మధ్య మంజూరైన పాత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాల కింద సుమారు 4.52 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయినట్లు అధికారులు గతంలోనే గుర్తించారు. అలాగే, 2023లో గృహలక్ష్మి పథకం కింద ప్రారంభమైన మరో 9,741 ఇళ్ల పనులు కూడా మధ్యలోనే ఆగిపోయాయి. ప్రస్తుతం వీటిలో చాలా ఇళ్లు పునాదులు, గోడల దశలో ఉండగా, మరికొన్నింటికి రేకులు లేదా రాతి పలకలతో తాత్కాలిక పైకప్పులు వేసుకున్నారు.ఇలాంటి ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో భాగంగా శాశ్వత శ్లాబ్ వేసుకుని నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 48,590 ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించి, రూ. 1,400 కోట్ల నిధులను కేటాయించింది. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి లబ్ధిదారుడికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందనుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 48 వేల మంది లబ్ధిదారులను గుర్తించాల్సి ఉండగా, ఇప్పటి వరకు అధికారులు 24,298 ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే పూర్తి చేశారు. ఇందులో 6,198 మందిని అర్హులుగా తేల్చి జాబితాను సిద్ధం చేశారు. మిగిలిన దరఖాస్తులు అనుమతుల కోసం వివిధ దశల్లో ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెదక్, వరంగల్ జిల్లాల్లో లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సూర్యాపేట, సంగారెడ్డి, పెద్దపల్లి, జనగామ జిల్లాల్లో ఇప్పటివరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి రాలేదు.

కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో బీఆర్ఎస్ లో చేరనున్న గిరిజన నేతలు

హన్మ నాయక్ కు జైపాల్ యాదవ్ ఆహ్వానం



తలకొండపల్లి/కడ్తాల్,నవంబర్ 17 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ దిశగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఉద్యమ నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో సాగిన పదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యత లభించిందని గిరిజన నేతలు పేర్కొన్నారు.ఆ పదేళ్ల పాలనలో అమలైన అభివృద్ధి,సంక్షేమ పథకాలు,ప్రజా ప్రయోజన కార్యక్రమాలను గుర్తిస్తూ,కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో కల్వకుర్తి నియోజకవర్గంలో వేలాది మంది సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్న గిరిజన సేవ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వీ. హన్మ నాయక్, కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్ యాదవ్ ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంప్రదింపుల ద్వారా పార్టీలోకి ఆహ్వానించి చేర్చుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, మీ అందరి చేరికతో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్‌పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, బంజారా సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ వేణు నాయక్, బంజారా సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్ నాయక్ ఇస్లావత్ తదితరులు పాల్గొన్నారు.

జై శ్రీరామ్ పాదయాత్రతో అయ్యప్ప స్వామి దర్శనం

38 రోజులు.. 1,246 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి

పాదరక్షలు లేకుండా యాత్ర చేసిన అజయ్ ముదిరాజ్ గురుస్వామి





మొయినాబాద్: నవంబర్ 17 (ప్రజా జ్యోతి) అయ్యప్ప స్వామి దర్శనమే లక్ష్యంగా భక్తులు చేపట్టిన జై శ్రీరామ్ పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి, అజీజ్‌నగర్ గ్రామాల నుంచి అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములు పాదయాత్ర చేపట్టారు. యెన్కెపల్లికి చెందిన అజయ్ ముదిరాజ్ గురుస్వామి పాదరక్షలు లేకుండా భక్తిశ్రద్ధలతో యాత్రలో పాల్గొనడం విశేషం. శివ స్వామి కూడా ఈ యాత్రలో పాల్గొన్నారు. 38 రోజుల పాటు సుమారు 1,246 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించిన స్వాములు చివరకు మంగళవారం అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. కష్టాలను అధిగమిస్తూ నియమ నిష్ఠలతో యాత్ర పూర్తి చేసుకోవడం పట్ల స్వాములు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపురం గ్రామం నుంచి మహేందర్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో మణికాంత్ రెడ్డి కన్యస్వామి, సురేష్ కుమార్ స్వామి, మనోజ్ కుమార్ స్వామి తదితరులు పాదయాత్రలో పాల్గొని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్నారు. భక్తిశ్రద్ధలు, గురుస్వాముల మార్గదర్శకత్వంలో యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న స్వాములకు గ్రామస్తులు, భక్తులు అభినందనలు తెలిపారు. స్వామియే శరణం అయ్యప్ప!

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా షాపురం శ్రీకాంత్

నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు

యువమోర్చా బలోపేతానికి కృషి చేస్తా: షాపురం శ్రీకాంత్

మొయినాబాద్: నవంబర్ 17 (ప్రజా జ్యోతి)



భారతీయ జనతా పార్టీ యువజన విభాగమైన భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రంగారెడ్డి జిల్లా గ్రామీణ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా షాపురం శ్రీకాంత్ నియమితులయ్యారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు బుర్ర అభినయ్ గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌తో పాటు ఇతర సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యత అప్పగించిన నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శ్రీకాంత్ తెలిపారు. అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి యువతను ఏకం చేస్తూ యువమోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. సంస్థ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని షాపురం శ్రీకాంత్ వెల్లడించారు.

15 ఏళ్ల ట్రాఫిక్ సమస్యకు తెర.. రైల్వే భూముల అప్పగింత పూర్తి



కొత్తగూడెం : పట్టణ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం వెళ్లే ప్రధాన రహదారి విస్తరణకు అవసరమైన రైల్వే భూములను రెవెన్యూ శాఖకు అప్పగించే ప్రక్రియ పూర్తయింది. సుమారు 15 నుంచి 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోగా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమన్వయ సహకారం అందించారు. మంగళవారం రైల్వే స్టేషన్ వద్ద ఎంపీ సమక్షంలో భూముల అప్పగింత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సమయంలో స్థానికులు హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అప్పటి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో భూముల సర్వే, మార్కెట్ విలువ నిర్ధారణ, ప్రతిపాదనల రూపకల్పన చేపట్టినట్లు వివరించారు. దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో చర్చలు జరిపి భూముల మార్పిడికి అంగీకారం సాధించినట్లు పేర్కొన్నారు. భూముల మార్పిడిలో భాగంగా కొత్తగూడెంలో రైల్వే శాఖకు చెందిన సుమారు 5,500 చదరపు గజాల భూమిని రోడ్డు విస్తరణ కోసం రెవెన్యూ శాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రతిగా ఖమ్మం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సుమారు 4,500 చదరపు గజాల భూమిని రైల్వే శాఖకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారంతో ప్రభుత్వ అనుమతులు, భూముల మార్పిడి ప్రక్రియ ముందుకు సాగిందన్నారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ.. హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. భూముల సమస్య పరిష్కారమైన నేపథ్యంలో త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే సుమారు కోటి రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టినట్లు వివరించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే లైన్‌కు ఈ వైపున ఉన్న ఐదు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సూర్య ప్యాలెస్ నుంచి ఎస్పీ కార్యాలయం వరకు, గణేష్ టెంపుల్ నుంచి ప్రగతి వన్ నగర్ వరకు రహదారుల విస్తరణ, ఆధునిక లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పట్టణాన్ని మెరుగైన మౌలిక సదుపాయాలతో ఆధునిక వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పేరును కొత్తగూడెంగా మార్చేందుకు కూడా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, తహసీల్దార్ పుల్లయ్య, రైల్వే రీజినల్ ఇంజనీర్ శశాంక్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న కుమారి, సీపీఐ నాయకులు సబీర్ పాషా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అనుకూలమైన నేల ఎంపికతోనే అధిక దిగుబడులు

వ్యవసాయ సహాయ సంచాలకులు శశిధర్ రెడ్డి

పంట యాజమాన్య పద్ధతులపై శాస్త్రీయ అవగాహన

క్షేత్ర ప్రదర్శన రైతులకు పొలంబడి శిక్షణ కార్యక్రమం

ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఆరుతడి పంటలు వేసుకోవాలి





యాచారం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని తులేఖుర్దు భాషమోనిగూడలో ఆత్మ సంస్థ, వ్యవసాయ శాఖ సౌజన్యంతో శాస్త్రవేత్తల సాంకేతిక మార్గదర్శకత్వంలో ఖేత్ బచావో కార్యక్రమంలో భాగంగా సాగుభూమి సంరక్షణ, క్షేత్ర ప్రదర్శన రైతులకు పొలంబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో అనుకూలమైన పంట రకాలు, వాటి ఎంపిక, సాగు పద్ధతులు, చీడపీడలు, తెగుళ్ల నివారణ, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావ పరిస్థితుల దృష్ట్యా వాతావరణం పరిస్థితుల వల్ల ఆరుతడి పంటలు, కూరగాయలు, పశుగ్రాసలు వేసుకోవాలని శాస్త్రవేత్తలు అధికారులు సూచించారు. మామిడి, గులాబీ, బంతి, చామంతి, సీతాజడ పూల తోటలను కూడా నీటి సౌకర్యం డ్రిప్ స్ప్రింక్లర్స్, మల్చింగ్, సోలార్ ఫెన్సింగ్ ల సబ్సిడీని ఉపయోగించుకోవాలని చెప్పారు. పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. ఎరువులు, పురుగుమందులు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్‌లను శాస్త్రీయ సిఫారసుల మేరకు మాత్రమే వినియోగించాలని, రబీ సీజన్‌లో స్థానిక వాతావరణ పరిస్థితులకు మరియు నేలలకు అనుకూలమైన రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సర్పంచ్ అంబోజు రమేష్, వ్యవసాయ సహాయ సంచాలకులు శశిధర్ రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రవీణ్, ఎంఏఓ రవినాథ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



సిరిసిల్ల : విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండలాని, ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ వైద్యులుగా ఎదగాలని ఎస్పీ మహేష్ బిగితే సూచించారు. మంగళ వారం రాజన్న సిరిసిల్ల జిల్లా మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. విద్యార్థులతో గంజాయి, ర్యాగింగ్‌కు వ్యతిరే కంగా ప్రతిజ్ఞ చేయించారు. వైద్య విద్యార్థులు గంజాయి, మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై స్కిట్ ద్వారా మి గతా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారం నిజమని నమ్మవద్దని, తెలియని వ్య క్తుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్, మెసేజ్‌లు, అనుమా నాస్పద లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, కుటుంబ సమాచారం, ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరగాళ్లు విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని నకిలీ ఉద్యోగ ప్రకటనలు, బహుమతుల ఆశలు, ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లు, ఆన్‌లైన్ గేమింగ్ , డిజిటల్ అరెస్ట్ తదితర మార్గాల్లో మోసాలకు పాల్పడే అవకాశం ఉంద ని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం, ఆన్ లైన్ వేధింపులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే 1930 హెల్పలైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్‌కి గురైతే కళశాలలో ఏర్పా టు చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ దృష్టికి తీసుకవెళ్లని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కి పాల్పడితే చట్టపర మైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్ర నడిపే సమయాల్లో తప్పనిసరి గా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్‌డ్రైవింగ్‌కు దూరంగా ఉంటూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలన్నారు. విద్యార్థినుల భద్రత కోసం జిల్లా షీ టీం పకడ్బందీగా పనిచేస్తుందని, ఎలాంటి వేధింపులు ఎదు రైనా షీ టీం నంబర్ 8712656425కు ఫిర్యాదు చేయాల న్నారు. ఈ సదస్సులో పట్టణ సీఐ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపకులు, సైబర్ ఆర్ఎస్ఐ జునైద్, సైబర్ సిబ్బంది గంగారెడ్డి, మహేష్, కిట్టు, అభి షేక్, విజేయ్‌లు పాల్గొన్నారు.